నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
06 జులై
2024
# అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్


# నకిలీ దివ్యాంగులు



- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 30 శాతానికి పైగా నకిలీ ధ్రువపత్రాలు..!
- పింఛన్లు, రాయితీల కోసం మోసాలకు పాల్పడుతున్న దళారులు
- దళారులతో కుమ్మక్కైన వాలంటీర్లు, ఉద్యోగులు, డాక్టర్లు..!
- నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు కొల్లగొడుతున్న సకలాంగులు



వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తూ అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రమే పింఛన్లు.. ఇతర ప్రభుత్వ సదుపాయాలు పొందేందుకు ప్రామాణికం.. ఇటీవల పింఛన్ పెంపు, కొత్త పింఛన్ల దరఖాస్తులకు ఆహ్వానం రావడంతో సచివాలయాలు, మీ సేవాలకు తాకిడి పెరిగింది. లేని రోగాన్ని ఉన్నట్టు చూపించి వైద్యులే సదరం పత్రాలు జారీ చేస్తున్నారు.. వైద్యులకు తప్ప ఇతరులెవరికీ అర్ధంకాని వైద్య పరిభాషలైన శారీరక, అంధత్వ, వినికిడి, మానసిక లోపాలకు వ్యాధులతో భాధ పడుతున్నట్లు సదరం పత్రాలను అధికారికంగా జారీ చేస్తున్నారు. వీటిని దక్కించుకుని పింఛన్లు పొందెందుకు చాలా మంది బ్రోకర్లను ఆశ్రయించి వేలకు వేలు ముట్టజెబుతున్నారు. ఇక ఇంకో అడుగు ముందుకేసి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కొందరు వైద్యులు అంతా వారై సదరం సరిఫికెట్లు ఇప్పిస్తున్నట్లు తెలిసింది..



**గుంటూరు సూర్య నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

అంగవైకల్యం ఉన్నవారి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా వందల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. సకలాంగులతో సమానంగా దివ్యాంగులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ప్రభుత్వాలు అన్ని విధాలా చేయూత నిస్తున్నాయి. దివ్యాంగులను ఆదుకోవాల్సిన సంక్షేమ పథకాలన్నీ నకిలీలు అనుభవిస్తున్నారు.. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్రంగా ఈ నకిలీ దృవపత్రాల దివ్యాంగుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కొన్నేళ్ళుగా మొదలైన ఈ భోగస్ పత్రాల వ్యవహారం ఇప్పటికీ నిరాటంకంగా సాగుతోంది. ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మిగతా 3లో..

## పోర్టు నిర్మాణ పనులు వేగవంతం

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల ఏర్పాటుకు భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పోర్టు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు, పోర్టు కనెక్టివిటీ రోడ్డు రైలు మార్గాల ఏర్పాటుకు భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగవంతం గావించాలన్నారు. ముఖ్యంగా బందరు పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందరు ఆర్డిఓ ఎం వాణి, మ్యారీ ట్కెం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, ఏఈ రామకృష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపర్నెంట్ తేజేశ్వరరావు, మేఘా ప్రతినిధులు రాఘవేంద్ర, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టి నిఘా ఉంచాలి

- రేషన్ బియ్యం దారిమళ్లకుండా చూడాలి
- అత్యంత పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ
- కార్డుదారులకు సకాలంలో సరుకులు అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 05, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో కార్డుదారులకు సకాలంలో సరుకులు అందేలా అధికారులు, సిబ్బంది కృషిచేయాలని.. ఎక్కడా రేషన్ బియ్యం దారిమళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సృజన... పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజన్ల వారీగా ధాన్యం సేకరణ, మిల్లింగ్, ఎండీయూల ద్వారా సరుకుల పంపిణీ, రేషన్ బియ్యం దారిమళ్లకుండా నిఘా, కేసుల నమోదు, విచారణ తదితరాలపై చర్చించారు. జిల్లాలో దాదాపు ఆరు లక్షల కార్డులున్నాయని.. ప్రతి నెలా 374 ఎండీయూల

మిగతా 3లో..

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక కమిటీ వేయాలి..

**మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్..**



**గుంటూరు,మేజర్ న్యూస్:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ వేయాలని గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కూన వెంకట సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి మధు, తాత వెంకటసాయి, మణికంఠ, నవీన్, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యం సేవించడం నిషేధం

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే 1000 రూపాయల వరకు జరిమాన**

**మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ హెచ్చరిక**



**మంగళగిరి మేజర్ న్యూస్:** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టప్రకారం నిషేధమని మంగళగిరి రూరల్ ఎస్ ఐ జె క్రాంతి కిరణ్ హెచ్చరించారు. మంగళగిరి రూరల్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట ప్రకారం నేరమని, సేవించిన వారికి నూతన చట్టం ప్రకారం 1000 రూపాయల వరకు జరిమాన విధించడం జరుగుతుందని క్రాంతి కిరణ్ హెచ్చరించారు.మద్యం సేవించి తగాదాలకు, ఘర్షణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరిక చేశారు.మంగళగిరి రూరల్ పరిధిలోని మద్యపానం సేవించేవారు బహిరంగ ప్రదేశాలలో సేవించవద్దని ఎస్ఐ క్రాంతి కిరణ్ విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారిని కలసిన ప్రభాకరరావు



**తెనాలి,మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని రక్షణ శాఖ గణాంక ప్రధాన నియంత్రణాది కరిగా నూతనంగా పదవి బాధ్యతలు ఐడిఏఎస్ అధికారి కటికల వెంకట్రావును ఆయన ఛాంబర్ లో తెనాలి పట్టణానికి చెందిన యాక్టు వ్యవస్థాపకులు, ఎస్సీ,ఎస్టీ అధికారుల ఫోరమ్ జాతీయ కో-ఆర్డినేటర్ ఆళ్లమూడి ప్రభాకరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 బ్యాచ్ కి చెందిన సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారి అయిన వెంకట్రావు కలవడం సంతోషంగా ఉందని,తెనాలి డివిజన్ లో భాగమైన పొన్నూరు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన వాడని ఈయన గతంలో జమ్మూ,న్యూఢిల్లీ,వైజాగ్,మెదక్,పూణే,చెన్నై,ముంబాయ్ సికింద్రాబాద్ ప్రాంతాల్లో పని చేశారని తెలిపారు. రక్షణ రంగంలో తెలుగు ఉన్నతాధికారి అయిన వెంకట్రావు ముందు ముందు ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## చట్టం దృష్టిలో అందరు సమానమే..!

**భార్యను వేధించిన కేసులో హైకోర్టు న్యాయవాదికి 3 ఏళ్ల జైలు శిక్ష**

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** భార్యను వేధించిన కేసులో హైకోర్టు న్యాయవాది నిమ్మల ప్రేమ్ రాజుకు 3 ఏళ్ల జైలు శిక్ష, 10 వేల రూపాయలు ఫైన్ విధిస్తూ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సిహెచ్ వి రామకృష్ణ శుక్రవారం శిక్ష విధించారు.దేవాంగ ప్రశాంతి వెలగపూడి సచివాలయం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. భర్త నిమ్మల ప్రేమ్ రాజ్ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఇరువురిది అనంతపురం జిల్లా కాగా వృత్తి రీత్యా వెలగపూడి లో నివాసం ఉంటున్నారు. 2020 లో గుంటూరు మహిళ పోలీస్ స్టేషన్ లో దేవంగా ప్రశాంతి భర్త ప్రేమ్ రాజ్ వేధింపులపై ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కే సుబ్బారావు కేసు నమోదు చేశారు. కోర్టు లో విచారణకు రాగా ఏపీపీ ఎన్ నాగమణి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

## రాయపూడిలో ఎంఎల్ఏ, ఎంఎల్సి నివాస సముదాయ భవనాలను పరిశీలించిన స్పీకర్



- గత ప్రభుత్వ నిర్వాకం వల్ల భవనాలు పూర్తి చేయాలంటే అదనంగా రూ.300 కోట్లు..
- 9 మాసాల్లో నిర్మాణాలను పూర్తి చేయాలని సిఆర్డిఏ అధికారులకు స్పీకర్ ఆదేశం..

**తుళ్లూరు మేజర్ న్యూస్:** అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో నిర్మాణంలో ఉన్న ఎంఎల్ఏ,ఎంఎల్సిల నివాస సముదాయ భవనాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సిఆర్డిఏ,అసెంబ్లీ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ,శాసన మండలి సభ్యులందరికీ కలిపి 288 నివాసాలు కల్పించేందుకు రాయపూడి వద్ద 12 అంతస్తులతో కూడిన 12 టవర్ల నిర్మాణాన్ని గత టిడిపి ప్రభుత్వం హయాంలో చేపట్టగా 2019 నాటికి 77 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపి వేసి నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణాలన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోవడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఆయా పనులన్నిటినీ తిరిగి ప్రారంభించి పూర్తి చేసేందుకు అంచనా వ్యయం భారీగా పెరగడంతో పాటు గతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.ఎంఎల్ఏ,ఎంఎల్సిల నివాస సముదాయ భవనాలను పూర్తి చేసేందుకే అదనంగామరో 300 కోట్ల రూ.లు ఖర్చు కానుందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చెప్పారు. గత ఐదేళ్ళుగా పనులు నిలిపి వేయడంతో చాలా వరకూ నిర్మాణ సామాగ్రి తుప్పు పట్టడం,కొంత మెటీరియల్ అపహరణకు గురికావడం వంటి దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయని శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు మీడియాకు వివరించారు.అమరావతి రాజధానిలో ఎంఎల్ఏ, ఎంఎల్సిలకు,ఇతర ఉన్నతాధికారులు,సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలు హైదరాబాదులో కూడా లేవని అన్నారు.కావున ఈభవన సముదాయానికి సంబంధించిన ఫినిషింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి 9 మాసాల్లోగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సిఆర్డిఏ అధికారులను కోరడం జరిగిందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చెప్పారు.అంతకు ముందు ఎంఎల్ఏ,ఎంఎల్సి నివాస సముదాయంలో వివిధ గదులను శాసన సభాపతిఅయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్డిఏ కమీషనర్ కాటమనేని భాస్కర్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికెరామాచార్యులు,ఎంఎల్ఏలు విష్ణు కుమార్ రాజు,టి.శ్రావణ్ కుమార్,సిఆర్డిఏ,అసెంబ్లీ అధికారులు పాల్గొన్నారు.

## మూడోనెలల జీతాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు డిమాండ్



**తుళ్లూరు మేజర్ న్యూస్:** గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు చెల్లించని జీతాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు ఎం రవి డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన పారిశుద్ధ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెత్తను సేకరించడం నుండి పారవేసే ప్రక్రియ వరకు ప్రతిరోజు నిర్విరామంగా కృషి చేస్తూ, సమాజాన్ని ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతిరోజు గొప్ప సేవ చేస్తున్న పారిశుధ్య కార్మికులను సి ఆర్ డి ఏ అధికారులు నిరంతరం వేధింపులకు గురిచేయడం శోచనీయమని అన్నారు.ఇప్పటికైనా కార్మికులపై వేధింపులు మానుకొని వారిపై పని భారం తగ్గించాలని రాజధాని లో పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని రవి కోరారు.చాలీ,చాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్న రాజధాని పారిశుధ్య కార్మికులను ఆప్కాసులోకి తీసుకొని వారి జీతాలను పెంచి, కార్మికుల కుటుంబాలను కూడా అభివృద్ధి చేసేందుకు కొత్త ప్రభుత్వం కృషి చేయాలని రవి కోరారు .రాజధాని పారిశుధ్య కార్మికులకు వైఎస్ జగన్ ప్రభుత్వం నిలిపివేసిన సామాజిక పెన్షన్ ను కొత్త ప్రభుత్వం పునరుద్ధరించాలని రవి విజ్ఞప్తి చేశారు రాజధాని పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై మంత్రులు, ప్రజాప్రతినిధుల వద్దకు రాయబారాలు నిర్వహించనున్నట్లుగా రవి తెలిపారు .ఈ సమావేశంలో రాజధాని లోని వివిధ గ్రామాల్లో పనిచస్తున్న పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో న్యాయవాదికి తీవ్ర గాయాలు..

**బ్రెయిన్ డెడ్.. 5 గురికి ప్రాణదానం**

**న్యాయవాది మృతి పట్ల నారా లోకేష్.. టిడిపి లీగల్ సెల్ సంతాపం**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరికి చెందిన న్యాయవాది మునగపాటి ప్రసాద్ కు 2 రోజుల క్రితం రోడ్డుప్రమాదం జరుగగా ఎన్నారైకి తరలించారు. కాగా వైద్యులు ప్రసాద్ కు బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించారు. అయితే జీవన్ ధాన్ ద్వారా ప్రసాద్ అవయవలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకరించారు. దీనితో శుక్రవారం మధ్యాహ్నం ఎన్నారై నుండి గ్రీన్ ఛానల్ ద్వారా గుండెను తిరుపతికి తరలించనున్నారు. కళ్ళు, కిడ్నీ, లివర్, లంగ్స్ అవయమాలను వినియోగించనున్నారు.

**నారా లోకేష్ తీవ్ర సంతాపం..** మంగళగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మునగపాటి శివప్రసాద్ మృతి పట్ల ఐటి, మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే తమ తోటి సహచర న్యాయవాది టిడిపి నియోజకవర్గ లీగల్ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి శివప్రసాద్ మృతి పట్ల మంగళగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు కూరపాటి మురళీ రాజు కార్యదర్శి ఈసా శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది కొమ్మారెడ్డి వీరారెడ్డి న్యాయవాదులు నూతలపాటి.నంబూద్రి పాడ్ రత్న ప్రసాద్, రెంటాల రాజేష్, సూరబోయిన మురళి కట్టెపోగు.కోటేశ్వరరావు ఇంకా పలువురు న్యాయవాదులు శివ ప్రసాద్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అతను మృతి చెందినప్పటికీ వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడానికి అంగీకరించటం గొప్ప విషయం అన్నారు.

## ఆర్.వి.ఆర్ & జె.సి. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ కనబరిచారు. ముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వెర్ కంపినీ టెక్ మహీంద్రా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన 38 మంది విద్యార్థులకు రూ.3.25 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించడం ఆనందదాయకమని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. 2023 %-% 24 విద్యా సంవత్సరానికి, కళాశాలలోని అన్ని విభాగాల విద్యార్థులకు ఇప్పటి వరకు మొత్తం 644 మంది వివిధ అంతర్జాతీయ సాఫ్ట్ వెర్ & కోర్ కంపీనీల ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అగ్ర దేశాల్లో నెలకొని వున్న ఆర్థిక మాంద్యం వల్ల ఉద్యోగ అవకాశాలు తక్కువగా వున్న నేపథ్యంలో కూడా తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు బహుళ అంతర్జాతీయ కంపినీలు ముందుకు రావడం విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాలకు నిదర్శనమని కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. టెక్ మహీంద్రా కంపినీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సి ఎస్ సి విభాగం నుండి 17 మంది, ఐ టి విభాగం నుండి 11 మంది, ఈ సి విభాగం 4, సి ఎస్ బి ఎస్ విభాగం నుండి 6 మంది విద్యార్థులు మొత్తం 38 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సి హెచ్ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

- అధికారులను ఆదేశించిన గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి
- గుంటూరు నగరాభివృద్ధిపై సమీక్ష
- మంచినీరు, మురుగు కాలువలపై శ్రద్ధ చూపాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భాగమైన గుంటూరు నగర పాలక సంస్థలో ప్రజలకు మెరుగైన సేవలు అందించటంతో పాటు, మౌలిక సౌకర్యాలు, అభివృద్ధి పనుల నిర్వహణకు నగరపాలక సంస్థ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరితో కలసి నగరపాలక సంస్థ కార్యాకలపాలు, అభివృద్ధి పనులపై విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. గుంటూరు నగరపాలక సంస్థలో ఆదాయ, ఖర్చులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జనరల్ నిధులతో కొనసాగుతున్న, ప్రతిపాదిత అభివృద్ధి పనులు, రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు, మంచినీటి సరఫరా, డ్రైయిన్లు, యూజీడీ, పార్కులు, ఓపెన్ స్పేస్ తదితర అంశాలపై నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పలు అంశాలపై సూచనలు ఇస్తూ గుంటూరు నగరం రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఉన్నందున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు, మౌలిక సౌకర్యాలను స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పటిష్ట ప్రణాళికతో కల్పించేందుకు అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రధాన రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులను పూర్తి చేయటంతో పాటు, ఆర్వోబీలు, ఆర్ యూ బీ ల నిర్మాణాల పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇన్నర్ రింగ్ మూడవ ఫేజ్ రహదారి విస్తరణ పనులు, శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జ పనులను ప్రారంభించాలన్నారు. త్రాగునీటి సరఫరా ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసేందుకు , వీలిన గ్రామాలకు పూర్తి స్థాయిలో మంచినీరు సరఫరా చేసేందుకు అవసరమైన ప్రతిపాదనల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రధాన రహదారులలో స్ట్రీట్ వెండర్ల జోన్లు కేటాయింపుకు, వాణిజ్య ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ కు నగరపాలక సంస్థకు చెందిన స్థలాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ భవనాల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రకటన బోర్డులను నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలన్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీస్థలాల్లో పార్కులతో పాటు, వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్ వంటి క్రీడలకు శిక్షణ ఇచ్చేలా క్రీడా సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించటంతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వా కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ విభాగం అస్థి పన్ను జోన్లను క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ శాఖను అనుసంధానం చేయటానికి ప్రత్యేకంగా నగరపాలక సంస్థలో ఎస్టేట్ ఆఫీసర్ ను నియమించుకోనేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యంతో పాటు, ప్రధాన రహదారుల పర్యవేక్షణకు పోలీస్ శాఖను సమన్వయం చేసుకొని నగరపాలక సంస్థలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలన్నారు. మానససరోవరంతో పాటు, పీవీకే నాయుడు మార్కెట్, బీఆర్ స్టేడియం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యూజీడీ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయటానికి ఉన్న అవకాశాలపై ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. నగరపాలక సంస్థలో మౌలిక సౌకర్యాలు, అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె రాజ్యలక్ష్మీ, సిటిప్లానర్ ప్రదీప్, ఎస్ఈ శ్యాం సుందర్, సీఎంఓహెచ్ డా. ఆషా, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసరావు, వెంకటకృష్ణయ్య, వెంకటలక్ష్మీ, ఏడీహెచ్ రామారావు, ఏంహెచ్ఓ మధుసూదనరావు, ఎగ్జిమినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్రకుమార్ , ఈఈలు పాల్గొన్నారు.

# అడల్ట్ బిసిజి టీకాతో క్షయ వ్యాధి అంతం : డాక్టర్ అనీఫ్



**తెనాలి, మేజర్ న్యూస్:** రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో బీసీజీ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగం జార్లమూడి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిఫ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవారి బీసీజీ టీకా వేయించుకోవడం వలన భవిష్యత్తులో క్షయ వ్యాధిని అంతం చేయొచ్చని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దగ్గర్లో ఉన్న సచివాలయంలో ఉన్న ఏఎన్ఎంని సంప్రదిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీజీ టీకా వేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా తెనాలి టీవీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ వబిసిజి టీకా కరోనా వ్యాక్సిన్ కాదని గత 100 సంవత్సరాలు నుండి పుట్టిన చిన్న పిల్లలకు వేసే టీకా అని ఈ టీకా వేయించుకోవడం వలన పెద్దవారికి 20 సంవత్సరాల వరకు క్షయ వ్యాధి వచ్చే అవకాశం లేదని గనుక అర్హులైన ప్రతి ఒక్కరూ పెద్దవారి టీకా వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీ, ఆశా కార్యకర్తలు సమాధానం, సునీత, అమూల్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గట్టి నిఘా ఉంచాలి

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. ఖరీఫ్-2024 ధాన్యం సేకరణకు సంబంధించి ఇప్పటినుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని సిద్ధంగా ఉండాలన్నారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉండేలా సమన్వయ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, డీఎస్వో జి.మోహన్‌బాబు పాల్గొన్నారు.

## నకిలీ దివ్యాంగులు..!

(మొదటిపేజీ తరువాయి)

అంగ వైకల్యం ఉన్నవారికి పింఛన్ రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అంగ వైకల్యం ఉన్నవారికి నెల నెల ఇచ్చే పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు హఠాత్తుగా పెంచడంతో అత్యాశ పరుల విశ్వాసం మరింతగా పెరిగింది. దీంతో నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు ఇచ్చే దళారులు కార్యకలాపాలు గతంలో కంటే మరింతగా ముమ్మరం చేశారు. నకిలీ ధ్రువ పత్రాలతోనే ప్రభుత్వ ఉద్యోగాలు కొల్లగొడుతున్నట్లు సమాచారం. కొందరు వైద్యులు అంగ వైకల్యం లేదని దరఖాస్తులు తిరస్కరిస్తున్నా 60 నుండి 70 శాతం వైకల్యం వుందనే సర్టిఫికెట్స్ మేము ఇప్పిస్తామంటూ దొంగ సర్టిఫికెట్లు పుట్టిస్తున్నారు అక్రమార్కులు. అంగ వైఖల్య శాతాన్ని బట్టి 10 వేల నుండి 30 వేల వరకు తీసుకుని నకిలీ సర్టిఫికెట్లు సృష్టిస్తున్నారు కొందరు దళారులు. వైద్యుల సంతకాలను సైతం ఫోర్జరీ చేసి అసలుకు పోలిన సర్టిఫికెట్లు ప్రింట్ చేసి విక్రయిస్తున్నట్లు నేటిదినపత్రిక సూర్య కు తెలిసింది. నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు భారీగా వస్తున్నాయని కొందరు అధికారులు ఇప్పటికే చెబుతున్నారు. సదరం స్లాట్లను విడుదల చేస్తారని సచివాలయాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే హాస్పిటల్ డేట్, టైం ఇస్తారని ఆ హాస్పిటల్లో స్క్రీనింగ్ నిర్వహించి శారీరక, అంధత్వ, వినికిడి, మానసిక లోపాలకు టెస్టులు చేసి అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందిస్తారని చెప్పుకొస్తున్నారు. నిన్న సాక్షాత్తు సిఎం చంద్రబాబు నకిలీ పింఛన్లు ఉన్నాయని చెప్పడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చినీయంశమైంది. ముఖ్యమంత్రి పిలుపుతో ఎన్ని ఫేక్ ధ్రువీకరణ పత్రాలు బయటికి వస్తాయో అందుకు సహకరించిన అధికారులు ఎవ్వరో తెలియాల్సిందే.

# 3 గంటల్లో నే గుంటూరు నుండి కింద్రాబాద్- జర్నీ

- రైల్వే శాఖ ఏర్పాట్లు .. ప్రయాణికులకు ఊరట
- నల్లపాడు బీబీనగర్ మధ్య. రెండో రైల్వే లైన్ ఏర్పాటు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** సాధారణంగా ఈ దూరానికి రైల్లో జర్నీ కనీసం ఆరేడు గంటలు. సూపర్ ఫాస్ట్ రైళ్లు అయితే ఐదు నుంచి ఆరు గంటలు ఖాయంగా పట్టే పరిస్థితి దక్షిణ మధ్య రైల్వేలో ఉన్న రూట్లలో అత్యంత రద్దీగా ఉండే రూట్లలో ఒకటి సికింద్రాబాద్ – గుంటూరు. సాధారణంగా ఈ దూరానికి రైల్లో జర్నీ కనీసం ఆరేడు గంటలు. సూపర్ ఫాస్ట్ రైళ్లు అయితే ఐదు నుంచి ఆరు గంటలు ఖాయంగా పట్టే పరిస్థితి. వేళ్ల మీద లెక్కేసే రైళ్లు మాత్రం నాలుగు గంటల నుంచి నాలుగు గంటల పదిహేను నిమిషాల్లో చేరుకుంటాయి. అత్యధికం మాత్రం ఆరున్నర గంటల జర్నీ ఖాయం. అయితే.. ఈ రూట్ లో ప్రయాణ సమయం భారీగా తగ్గే పరిస్థితులు రానున్నాయి. సమీప భవిష్యత్తులో ఈ రూట్ లో ట్రైన్ జర్నీ 3 గంటలకే పూర్తి అవుతుందన్న మాటను చెబుతున్నారు. అదెలానంటే.. ఈ రూట్ లోని నల్లపాడు – బీబీ నగర్ మధ్యన రెండో రైల్వే లైన్ నిర్మాణం మొదలైంది. దీనికి సంబంధించిన మిగిలిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి

ఇప్పటికే రైల్వే ట్రాక్ నిర్మాణంతో పాటు.. విద్యుదీకరణ పనులు మొదలయ్యాయి. సుమారు రూ.2853 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును నాలుగు దశల్లో పూర్తి చేయాలని డిసైడ్ చేశారు. ఈ పనులు మరో నెలలో మొదలు కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే.. ఈ రూట్ లో ట్రైన్ జర్నీ కేవలం మూడు గంటల్లో ముగుస్తుందని చెబుతున్నారు. ఇటీవల కాలంలో భారీ బడ్జెట్ తెలుగు మూవీలు దగ్గర దగ్గర మూడు గంటల నిడివి ఉంటున్న సంగతి తెలిసిందే. అంటే.. సినిమా చూసే సమయాన్ని సికింద్రాబాద్ – గుంటూరు మధ్య జర్నీగా చెప్పాలి. ఇది కాస్తా వాస్తవరూపం దాలిస్తే.. ప్రజల జీవనం మరింత వేగవంతం అవుతుందని చెప్పాలి. ప్రస్తుతం ఈ రూట్ లో సింగిల్ లైన్ ఉండటంతో రైళ్ల ప్రయాణ సమయం ఎక్కువగా ఉంటోంది. ఆ కొరతను కొత్త లైన్ తీర్చనుంది.

# వైకాపా ప్రభుత్వం అసెంబ్లీ భవనాలకు సున్నం కూడా వేయలేదు

## అమరావతిలో పలు భవనాలను పరిశీలించిన స్పీకర్ అయ్యన్న



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఐదేళ్లు పాలించిన వైకాపా ప్రభుత్వం అసెంబ్లీ భవనాలకు కనీసం సున్నం కూడా వేయలేదని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు విమర్శించారు. శుక్రవారం అమరావతిలోని ఎమ్మెల్యేల క్వార్టర్స్, అసెంబ్లీ పరిసరాలను ఆయన పరిశీలించారు. స్పీకర్ వెంట ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్, విష్ణుకుమార్ రాజు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్పీకర్ హోదాలో నిర్మాణ దశలో ఉన్న ఎమ్మెల్యేల క్వార్టర్లను పరిశీలించినట్లు చెప్పారు. 2014-19 మధ్య ఈ భవనాల నిర్మాణం వేగంగా జరిగిందన్నారు. వైకాపా పాలనలో నిర్మాణాలు ఒక్క అంగుళం కూడా ముందుకు పడలేదని విమర్శించారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా దొంగలించారని ఆరోపించారు. వీటిని పూర్తిచేయడానికి రూ.380 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. రాబోయే 9 నెలల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్ పూర్తయ్యే విధంగా చూడాలని కోరామన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇటువంటి రాజధాని ఎక్కడా లేదని.. అధికారులు సహకరించి నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని సూచించారు.

## అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటండి : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు.అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని వినుకొండ మునిసిపల్ అధికారులు శుక్రవారం మునిసిపల్ ఆఫీస్ పరిధిలో చేపట్టారు.దానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని,నాటిన మొక్కను అమ్మను చూసుకున్నట్లు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా ఒక మొక్కను నాటండి అని దేశ ప్రధాని మోడీ ప్రజలకు ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టమని ఆయన తెలిపారు.మాతృమూర్తులు తమ పిల్లలను ఎలా సంరక్షించుకుంటారో అలాగే ఒక చెట్టు కూడా పర్యావరణాన్ని అలా రక్షిస్తుందని,ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా తల్లుల పేరిట ఒక మొక్కను తప్పనిసరిగా నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి,మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, మునిసిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాబును హెచ్చరించే అర్హత జగన్‌కు లేదు

**ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లిని జగన్ సమర్థించడం అప్రజాస్వామికం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



**వినుకొండ, మేజర్ న్యూస్:** ఎన్నికల సందర్భంగా ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో అరెస్టయి నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి ని జగన్ రెడ్డి సమర్థిస్తూ చంద్రబాబుపై చేసిన హెచ్చరికలను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు.ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మాచర్లలో పెన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం లను ధ్వంసం చేయటం ప్రజాస్వామ్య ప్రక్రియపై దాడి చేయడమే అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలు నిర్వహించడానికి ఈవీఎంలు మూల స్తంభాలని, అటువంటి ఈవీఎంలను ధ్వంసం చేయడం వలన ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత దెబ్బతింటుందని, అటువంటి ఈవీఎంల ధ్వంసం కేసులో ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నెల్లూరు జైల్లో జగన్ రెడ్డి కలిసి పరామర్శించి, ఎన్డీఏ ప్రభుత్వంపై,చంద్రబాబు నాయుడు పై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండగా పిన్నెల్లి పై కేసు నమోదు అయిందని,చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకముందే ఎన్నికల సంఘం పిన్నెల్లి పై కేసు పెట్టిందని తెలిపారు. ఘోరమైన ఓటమికి గురైన జగన్ రెడ్డి ప్రజలకు మొహం చూపించలేక జైల్లో ఉన్న ఖైదీలకు మొహం చూపుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈవీఎంల వంశంతో ప్రజాస్వావ్యంపై దాడి చేసి పిన్నెల్లి లాంటి ఖైదీలను జగన్ రెడ్డి సమర్థించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడుని హెచ్చరించే అర్హత జగన్కు లేదని, ముందు రాష్ట్రంలో వైసీపీ ఉంటుందో లేదో జగన్ రెడ్డి చూసుకోవాలని వ్యాఖ్యానించారు.

## పెన్షన్ ఇప్పించండి మహాప్రభో..



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు అర్హత ఉండి ఎంతో కాలంగా పెన్షన్ అందక గత ప్రభుత్వంలో ఎన్ని అర్జీలు ఇచ్చిన స్పందన కరువైన నేపథ్యంలో శుక్రవారం వృద్ధులు వినుకొండ తహసీల్దార్ కలసి తమ గోడు వెళ్ళబోసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మునిసిపల్ కమిషనర్,ఆధార్ సెంటర్ల చుట్టూ తిరిగిన మా పట్ల ఎవరూ కనికరము చూపలేదని ఆవేదన వెళ్లబుచ్చారు. పూర్తిగా చూపు లేని ఇద్దరు ఎస్ కె హుస్సేన్ బి,ప్రతాపుల అంకమ్మ,ఒక వికలాంగుడు భూమా సుధాకర్లు ఎమ్మార్వో ను కలిసి అర్జీ సమర్పించారు.గత ప్రభుత్వంలో ఎలాగో ఈ వృద్ధులకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా స్పందించి ఉన్నత అధికారులు ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని వారు కోరారు.

## దమ్ముంటే మాచర్లకు రా.. మీ అక్రమాలు ఆధారాలతో చూపిస్తా...



- పిన్నెల్లికి జూలకంటి సవాల్
- జగన్‌తో నీతులు చెప్పించుకునే స్థితిలో మేము లేము..
- పాత కేసులన్నీ తిరగతోడుతాం..
- అక్రమాలకు అండగా నిలిచిన వారు విచారణ ఎదుర్కోవాల్సిందే

**మాచర్ల, మేజర్ న్యూస్ :** దమ్ముంటే మాచర్ల కు వస్తే మీ అక్రమాలను ఆధారాలతో సహా చూపిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సవాలు విసిరారు.శుక్రవారం ఆయన కోర్టు ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుద్దపూస ఉంగరాల బ్రదర్స్, గుడుంబా శంకర్ లు మాచర్లను చెర పట్టిన అక్రమాలు అన్యాయాలు ఆధారాలతో సహా చూపిస్తానని ఓ వేదిక ఏర్పాటు చేయమంటావా అంటూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూడ సవాల్ విసిరారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పై దాడులు జరుగుతున్న సమయంలో చిక్కటి చిరునవ్వులు చిందించిన జగన్ తన దోపిడి ముఠాలో సభ్యుడికి కబ్జాకోరు కు అన్యాయం జరిగిందంటూ బయటకు వచ్చి మాట్లాడటం మాజీ ముఖ్యమంత్రి కి సిగ్గుచేటు అన్నారు. జగన్ తో నీతులు చెప్పించుకునే స్థితిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లేరని అన్నారు. ప్రజలకు మంచి చేసినా తాము ఓడిపోయామని చెప్పటం జగన్ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. ఏ వర్గానికి న్యాయం చేశాడు చెప్పాలన్నారు. యువతను గంజాయి కు బానిస చేసి గంజాయి మాటున వ్యాపారం చేసి వైసిపి నాయకులు కోట్లు గడించారని అన్నారు. అమరావతిపై కక్షగట్టి భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది బడుగు బల హీనవర్గాల వారి పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి దివాలా తీయించిన ఘనత జగన్ కు దక్కుతుందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్కు లేదని, 3500 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఆదుకుంటానని వాగ్దానం చేసిన జగన్ ఎంతమంది రైతులని ఆదుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు పాలు చేసి ఆగాధం సృష్టించారని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాకైనా సాగు నీరు ఇచ్చావా జగన్ అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని మాచర్ల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నీ రౌడీ మూకలతో దాడులు చేయించి ధ్వంసం చేయించావు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చి సైకో ఆనందం పొందిన జగన్ మా పార్టీ ఆఫీసులపై ధ్వంసం చేసి దాడులు చేసిన వారిపై కేసులు పెడితే నేటి వరకు చర్యలు లేవు అని వీటిపై సమగ్ర విచారణ చేపడతామన్నారు. పాత కేసులన్నీ తిరగ తోడుతామని, వైసిపి అవినీతి అక్రమాలకు కబ్జాలకు తొత్తులుగా ఉన్న అధికారులు విచారణ ఎదుర్కొక తప్పదు అన్నారు. జగన్ ఉడత ఊపులకు తెలుగుదేశం పార్టీ భయపడదు అని అన్నారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నావ్ వారు ఏ స్థాయిలో ఉన్న ఎంతటి వారైనా వారికి సహకరించిన వారు సైతం జైలుకు వెళ్లక తప్పదు అని అన్నారు. 99 శాతం హామీలను అమలు చేసినా ఓడిపోయాము అంటున్న జగన్ ఆ ఒక్క శాతం హామీ ఏమిటో ప్రజలకు తెలిపితే మేము తెలుసుకుంటామని అన్నారు. వైసీపీలో దోపిడీ చేయటమే మంచితనమా... గ్రానైట్ ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ ఆస్తులు దోపిడీ చేసిన వ్యక్తిని మంచివాడు శుద్ధ పూస అంటూ మాట్లాడిన జగన్ తన యొక్క నైజాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేశారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నో అవమానాలు వేధింపులు దాడులకు గురయ్యారని, అయినా మా అధినేత ఆదేశాల మేరకు ఎక్కడ రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయలేదని అన్నారు.నువ్వు చేసిన విధానాలు మా పార్టీ అధినేత అవలంబిస్తే ఇప్పటికే వైసిపి కార్యకర్తలు నాయకులు రాష్ట్రం విడిచి వెళ్లి ఉండేవారని అన్నారు. నెలరోజులు కూడా పూర్తిగా నిండని ప్రభుత్వంపై అభండాలు వేయటం వారి రాజకీయ పరిపక్వతకు నిదర్శనం అన్నారు. ఎన్నికల తర్వాత మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి పరామర్శకు వెళ్ళాడు అని జగన్ అనటం ప్రజలను అమాయకులను చేయటమేనన్నారు. పరామర్శలకు వెళ్లేవారు కత్తులు రాడ్లు , గొడ్డళ్లు, బీరు బాటిళ్లు తీసుకుని ముఖాలు కనిపించకుండా మారువేషాలలో వెళ్తారా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు యాదవ్, కౌన్సిలర్ మదార్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, నేరెళ్ల వీరస్వామి గుండాల శ్రీనివాస్ యాదవ్, ఎనుముల కేశవరెడ్డి, సురేష్, అంజి, లాలా, వినోద్ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం శుక్రవారం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు వారి అమ్మ పేరున ఒక మొక్క,అలాగే మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు వారి అమ్మ పేరున ఒక మొక్క,అలాగే వినుకొండమున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి వారి అమ్మ పేరున ఒక మొక్క,పల్నాడు జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ మేడం రమేష్ వారి అమ్మ పేరు న ఒక మొక్క,మున్సిపాలిటీలోని తెలుగుదేశం కౌన్సిలర్లు అందరు కలిసి ఒక మొక్క,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్ వారి అమ్మ పేరునఒక మొక్క,పట్టణ బిజెపి నాయకులు ఒక మొక్కను నాటడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశ అంతట అమ్మ పేరుతో ఒక ముక్క నాటే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ఈరోజు దేశంలో నాలుగు కోట్ల మంది ప్రజలు,అలాగే మన నియోజకవర్గంలో మూడు లక్షల మంది ప్రజలు వారి తల్లుల పేరిట మొక్క నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం పర్యావరణానికి మంచి ఫలితాలను ఇస్తాయని జీవి అన్నారు.మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున మాట్లాడుతూ ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమాలకు ప్రధాని మోడీ గారు పిలుపునివ్వడం చాలా శుభ పరిమాణం అని,ఈ మొక్కలు మున్సిపల్ ఆవరణలో నాటుతున్నాము కాబట్టి మున్సిపల్ శాఖ వారు జాగ్రత్తగా వీటి రక్షణ బాధ్యత చూసుకోవాలని కోరారు.తదుపరి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ మా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం చాలా ఆనందదాయకమని, ఈ మొక్కలు జాగ్రత్తగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఎండ్లూరి వీరయ్య, జిల్లా బిజెపి కార్యదర్శిగౌడవర్తి సుజాత,పట్టణ బీజేపీ అధ్యక్షులు నల్లూరి వీరరాఘవులు,తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గంధం కోటేశ్వరరావు, వాసిరెడ్డి లింగమూర్తి,పీవీ సురేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ అయూబా? ఖాన్, చెరుకుంపాలెం షమీంఖాన్, నల్లబోతుల శ్రీనివాసరావు,పత్తి పూర్ణచంద్రరావు, సౌదాగర్ జానీ బాషా, సుంకర శ్రీనివాసరావుపల్ల, మీసాల దాసయ్య,మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



## ఎమ్మెల్యే జేబీఆర్‌కు వినతి

**మాచర్ల, మేజర్ న్యూస్ :** కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని భవన నిర్మాణ, ఇతర నిర్మాణం కార్మికులు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ భాషా మేస్త్రి, విష్ణు,మొలకల అప్పారావులు శుక్రవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన బోర్డును గత పాలకులు నిధులను పక్కదారి పట్టించి సంక్షేమ బోర్డును నిర్వీర్యానికి పాల్పడటం దుర్మార్గం అన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులకు సంక్షేమం కరువై రోడ్డున పడ్డారన్నారు. ఇసుక పాలసీని రద్దుచేసి నూతన ఇసుక పాలసీని తీసుకువస్తామంటూ మాయ మాటలు చెప్పిన జగన్ ప్రభుత్వం ఇసుకను అందుబాటులో లేకుండా కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. బోర్డు నిధులను పక్కదారి పట్టించడంతో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల కాక కార్మికులంతా నాలుగేళ్లుగా నరకయాతన అనుభవించారన్నారు. కనీసం నూతన ప్రభుత్వం లో నైనా కార్మిక సంక్షేమానికి పాలకులు పాటుపడాలన్నారు. మన రాష్ట్రంలో కార్మికులకు పనులు కరువై వేలాదిమంది తెలంగాణ, కర్ణాటక కు కార్మికులంతా వలస వెళ్లిన సంగతిని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇసుకను ఫ్రీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్మికులు అధైర్య పడవద్దని వినతిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో చల్లా నాగేశ్వరరావు, బత్తిన శ్రీనివాసరావు, రంజాన్, ఉప్పుతోళ్ల అంజిబాబు, పలసా వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, పెయింటర్ బాబు, ఉప్పుతోళ్ల చిన్న దుర్గారావు, పెద్ద దుర్గారావు, జబ్బార్ మేస్త్రి, బత్తిన వెంకటేశ్వర్లు, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# చర్మ కారుల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది



## మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్

**మాచర్ల, మేజర్ న్యూస్ :** గత పాలకుల హయాంలో నిరాదరణకు గురై ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేక దినావస్థకు చేరుకున్న చర్మ కారుల . అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉందని మాజీ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి జవహర్ అన్నారు. శుక్రవారం ఆయనను దుర్గి మండలం చర్మకారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి చర్మకారుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం చర్మకారులకు వినియోగించకుండా నిధుల మళ్ళింపు చేసి లిడ్ క్యాప్ సంస్థను నిర్వీర్యం చేసే దిశగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నడుచుకుందని అన్నారు. లిడ్ క్యాప్ సంస్థ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని లిడ్ క్యాప్ సంస్థను ప్రోత్సహించాలని జవహర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం జవహర్ మాట్లాడుతూ లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి సంబంధించిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదేవిధంగా చర్మకారులకు లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ ఉంటుందని, రాష్ట్రంలో లిడ్ క్యాప్ సంబంధించిన ఆస్తులు మొత్తం పరిరక్షిస్తూ రానున్న ఐదేళ్లలో లెదర్ పార్కులను నిర్మించి చర్మకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా మాదిగ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి, వ్యాపార అవకాశాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో టిడిపి చర్మకారుల జేఏసీ ఏపీ అధ్యక్షులు పులిమెల నాగేశ్వరరావు, లిడ్ క్యాప్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు కిషోర్ కుమార్, బాబు జగజ్జీవన్ రావు చర్మకారుల సంక్షేమ సంఘం నాయకులు కొండముది కృష్ణ, శివ,కొందుల ప్రసాద్,తాల్లూరి జయరావు, కొత్తపల్లి భిక్షాలు, చిరుగూరి కొండయ్య చర్మకారుల నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబు జగజ్జీవన్ రామ్

## నేడు మాజీ ఉపప్రధాని జగజ్జీవన్ రామ్ 38వ వర్ధంతి



విసిరి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ సవ్యసాచి, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్. జాతి జనులను విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలవారిగా చేయాలన్నదే తన లక్ష్యం. జగ్జీవన్ బీహార్‌లోని షాబాద్ జిల్లా చాంద్వా గ్రామంలో 1908 ఏప్రిల్ 5న సంతోషోభిరామ్, బసంతి దేవిలకు జన్మించారు. జాతి అభ్యుదయం కోసం అవిరళ కృషిచేస్తూనే 78 ఏళ్ల వయస్సులో 1986లో జులై 6 న ఆయన పరమపదించారు. ఆయన 38వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక కథనం.

**విద్యార్థి దశలోనే ఎదుర్కొన్న వివక్షత**

చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడు. అదే పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కడవలపై 'హిందూ పానీ', 'ముస్లిం పానీ' అని రాసి ఉంచేవారు. అయితే జగ్జీవన్ రామ్ హిందూ పానీలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు త్రాగేవారు కాదు. ఈ ఉదంతంతో ఆగ్రహించిన బాబు ఒక రాయి ఆ కుండను ముక్కముక్కలు చేశాడు. అప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు 'హరి జన పానీ' అనే మరో కుండను ఏర్పాటుచేశాడు. జగ్జీవన్ రామ్ ఆ కుండని కూడా పగులకొట్టాడు. ఇక చేసేదేమీలేక ఆ పాఠశాల వారు ఒకే కుండను ఏర్పాటుచేశారు. ఈ సంఘటనలో జగ్జీవన్ రామ్ గెలిచినా ఆయన గుండె ఆవేదనతోనూ, కోపంతోనూ నిండిపో యింది. ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చాయి.

**హరిత విప్లవ పితామహుడు**

లాహోర్‌లో 1929 డిసెంబర్ 1న జరిగిన కాంగ్రెస్ మహాసభలో పాల్గొంటూనే జగ్జీవన్ మరోవైపు దళిత జాతీయ సమావేశాన్ని నిర్వహించారు. మన దేశంలో జగ్జీవన్‌ను వరించినంతగా మంత్రి పదవులు మరెవరినీ వరించలేదు. ఆయన రాజకీయ జీవితంలో విశిష్టమైన ఘటనలు కొన్ని. 1967-70లో ఆహార, వ్యవసాయ శాఖా మంత్రిగా హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశం ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా చేసి, దేశాన్ని కరువు బారినుండి కాపాడారు. 1970-74లో రక్షణశాఖా మంత్రిగా పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్‌ను విముక్తి చేసి, పాకిస్తాన్ సేనలు బేషరతుగా లొంగిపోయేలా చేశారు.

**సమర్థవంతంగా రిజర్వేషన్ల అమలు**

దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరపురానిది. రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలుచేసిన ఘనత ఆయనకే దక్కుతుంది .జాతి అభ్యుదయం కోసం అవిరళ కృషిచేస్తూనే 78 ఏళ్ల వయస్సులో 1986లో జులై 6న ఆయన పరమపదించారు. దళిత ప్రజలందరూ ఐకమత్యంతో కలిసి విద్యను ఆయుధంగా మలచుకొని ఆర్థిక స్వావలంబన సాధించడం, ఆత్మగౌరవంతో బతకటానికి కృషిచేయడమే ఆయనకు జాతి సమర్పించే నిజమైన నివాళి.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రతిపాదనలు పంపండి

## పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారములు 2024 సంవత్సరమునకు గాను అర్హులైన ఉపాధ్యాయుల నుండి ప్రతిపాదనలు కమిషనర్ పాఠశాల విద్య ఆంధ్రప్రదేశ్ వారు కోరినట్లు పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి యం. వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కావున పల్నాడు జిల్లాలోని ఉపాధ్యాయులు http//national awardstoteachers.education.gov.in వెబ్‌సైట్ లో వారి దరఖాస్తులను ఈనెల 15వ తేదీ లోపు పొందుపరచాలని కోరారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# పల్నాడు బస్టాండ్‌కి మహర్దశ

## త్వరలోనే బస్ సర్వీసులు ప్రారంభించాలి
## ఆర్టీసీ అధికారులకు ఆదేశం ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పక్కనున్న పల్నాడు బస్ సాండ్ ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. దశాబ్దాలుగా కనీస సదుపాయాలు లేక బస్ స్టాండ్ కు వచ్చిన ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. గతంలో పాలకులు పట్టించుకోవడం మానేశారన్నారు. కానీ ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం అన్నారు. అందుకే వీలైనంత త్వరగా ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ మేరకు పల్నాడు బస్ స్టాండ్ నుండి త్వరలోనే సర్వీసులు ప్రారంభించి ప్రజలకు తోడుగా ఉంటామని డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం, మున్సిపల్ కమిషనర్, ఆర్టీసీ సివిల్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లను ఆధునీకరణ చేయాలి

## అధ్వానంగా ప్రధాన రహదారులు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రధాన రహదారులు అద్వానంగా ఉన్నాయని నూతనంగా మించాలని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని మల్లమ్మ సెంటర్ ఫ్లై ఓవర్ కింద నుండి బాబాపేట ఫ్లై ఓవర్ వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. థియేటర్ రోడ్డులో అడుగుకో గుంతతో అధ్వాన్నంగా ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్‌తో కలిసి రోడ్డు పరిశీలించారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలను, మరమ్మతుల్ని గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి రోడ్ల పై ఇసుక, మద్యం తరలించి జేబులు నింపుకోవడం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనుల పై కనీసం కూడా లేకుండా పోయిందన్నారు. అడుగడుగునా గుంతలు ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా అప్పటి ఎమ్మెల్యే ఎందుకు పనులు చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గపు వ్యక్తులు పాలకులుగా ఉండడానికి కనీస అర్హత కూడా లేదన్నారు. తక్షణమే రోడ్డు పనులకు అంచనాలు తయారు చేసి పనులు మొదలు పెట్టాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రజల గురించి కనీసం కూడా పట్టించుకోని పాలకుడు కాబట్టే ప్రజలంతా ఏకమై విసిరి కొట్టారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పాలనలో అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి మరీ పనులు చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ ఇంజినీర్, టీడీపీ నాయకులు కపిలవాయ్ విజయ్ కుమార్, శాఖమురి రామ్మూర్తి, కొట్ట కిరణ్, మాబు, చిన్నప రెడ్డి పాల్గొన్నారు

## ఐటిఐ ప్రవేశానికి 2వ విడత దరఖాస్తులకు ఆహ్వానం



**మాచర్ల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో 2024-25 సంవత్సరానికి రెండవ విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరనున్నట్లు పల్నాడు జిల్లా కన్వీనర్,ఆర్.ఐ. టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. శుక్రవారం వారం ప్రసాద్ బాబు మాట్లాడుతూ దరఖాస్తులకు ఐటిఐ. ఏపీ.జిఓవి.ఇన్ వెబ్సైట్ అందుబాటులో ఉందని, ఈనెల 24వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 25వ తేదీన వెరిఫికేషన్ కొరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు రావలసి ఉందన్నారు. అభ్యర్థులకు 27, 28వ తేదీలలో కౌన్సిలింగ్ జరుగుతుందని ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టెట్ డిఎస్సీపై ఉచిత అవగాహన సదస్సు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** సఫల కోచింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురు గల కృష్ణవేణి డిగ్రీ కళాశాల లో టెట్,డియస్సీ ల పై ఉచిత అవగాహన సదస్సు శనివారం సాయంత్రం 4:30 జరుగుతుందని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు.ఈ సదస్సు లో సీనియర్ అధ్యాపకులు విలువైన సలహాలు అందిస్తారని అన్నారు.ఈ అవకాశంను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కృషి సకీల ప్రోగ్రాం విజయవంతం



ఈపూరు మేజర్ న్యూస్ : మండలం సమైక్య నుండి గ్రామ యానిమేటర్స్ డి ఆర్ డి ఎ సిబ్బంది సీసీలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి కృషి సకీల ప్రోగ్రామ్ కింద మండలంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో చేయవలసిన పద్ధతులు కషాయాలు ద్రావణాలు వాటి గురించి ప్రకృతి వ్యవసాయ అధికారులు వివరంగా తెలియజేయడం జరిగింది.అలాగే డెమో ద్వారా చూపించటం జరిగింది.పీఎం డిఎస్ వేసినటువంటి ఫీల్డ్ ని హ్యాండ్ మీటర్లకు,మహిళా రైతులకు చూపించి వాటి యొక్క వైశ్యతను తెలియజేయడం జరిగింది.భూమి ఏ విధంగా సారవంతం అవుతుందో రైతులను పొలంలోనికి తీసుకువెళ్లి లైవ్ లో చూపించడం జరిగింది.బీజామృతం,ద్రవ జీవామృతం,ఘనజీవామృతం లైవ్ లో డెమో ద్వారా చూపించి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం,వెలుగు సీసీలు,ఐదు మండలాల యాక్టివిస్టులు,ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది,ఎన్ ఎఫ్ ఎఫ్ సైదయ్య,ఎంటి తిరుపతిరావు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డీఎల్డీఓ



**నూజెండ్ల మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డి ఎల్ డి ఓ వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ పెర్స్ కు ఈవోపీఆర్డి రవికుమార్ క్లీన్- గ్రీన్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు డిఎల్ డి ఓ వెంకటరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో డి ఎల్ డి ఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు,వైరల్ జ్వరాలు డెంగ్యూ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రజల దరిచేరకుండా ఉండాలంటే గ్రామాలలో మురుగునీటి ఆవాసాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదేవిధంగా దోమల నివారణకు పాగింగ్ లాంటి చర్యలు తీసుకొని త్రాగునీటి బోర్లు,బావులు, మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ క్రమం తప్పకుండా చల్లించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీరును టెస్టింగ్ చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లీన్ చేయించాలని తెలిపారు.గ్రామాలలో ఆరోగ్య సిబ్బందితో కలిసి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని, వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన మండల వైసీపీ నాయకులు







**మాచవరం, మేజర్ న్యూస్ :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, మాచవరం మండలంలోని పిన్నెల్లి, తురకపాలెం వైసిపి నాయకులు కార్యకర్తలు, మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సమక్షంలో కలిశారు. పిన్నెల్లి వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే తనయుడు వైసీపీ మండల అధికార ప్రతినిధి పెద్ద సైదా, చింతపల్లి నన్నే పిన్నెల్లి గ్రామస్తులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పిన్నెల్లి గ్రామాన్ని విడిచి వైసిపి నాయకులు కార్యకర్తలు సుమారు 1000 కుటుంబాలు పిన్నెల్లి గ్రామాన్ని విడిచి వెళ్లిపోయారని మా పరిస్థితిని తమకు తెలియజేస్తున్నామని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ సానుభూతిపరులే లక్ష్యంగా టిడిపి పార్టీ వారు దారులకు తెగబడుతున్నారని వారు తెలిపారు. పిన్నెల్లి గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలను ఊరి నుంచి తరిమివేశారని మహిళలు వృద్ధులు చిన్నపిల్లలను కూడా చూడకుండా గ్రామం నుంచి తరిమి తరిమి కొట్టారని మాజీ సీఎం జగన్కు తెలిపారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు, సానుభూతిపరులు గ్రామంలో బతకలేని పరిస్థితి ఏర్పడిందని తమ బాధను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పిన్నెల్లి లో రైతులు కొన్న మేము వలస కూలీలుగా బతకవలసిన ధైర్యం ఏర్పడిందని, కొన్ని ఇల్లు ధ్వంసం చేశారని, బంధువుల ఇళ్ళకి, వేరా రాష్ట్రంలో, ఊరు విడిచిపెట్టి బయట బ్రతుకుతున్నామని వాళ్ళ బాధను వాపోయారు. తురకపాలెం లో కూడా పరిస్థితులు బాగా లేవని ఆయన దృష్టికి తీసుకెళ్లారు . మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో మాచవరం జడ్పిటిసి జే శివ యాదవ్, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే, ఆయన తనయుడు పెద్ద సైదా, పిన్నెల్లి ఎంపీటీసీ కొమ్ము సిపోరా మోసే, రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, మండల కో ఆప్షన్ మెం బర్ షేక్ మహమ్మద్ జానీ, షేక్ మహమ్మద్ రఫీ, కే రామారావు, బుజ్జి, వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతన మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలి



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: రవాణా రంగానికి పెను భారంగా మారిన నూతన మోటారు వాహనచట్టా 106/1,106/2 లను రద్దు చేయాలని చేయుత ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్( సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం .హరిపోతురాజ్ డిమాండ్ చేశారు. నూతన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేయుత ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఆర్డీవో వి మురళీ కృష్ణ కు మరియు మున్సిపల్ కమిషనర్ కె షమీ కి. శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరిపోతురాజ్ మాట్లాడుతూ ఇప్పటికే అనేక భారాలతో సతమతమవుతున్న రవాణా రంగాన్ని కొత్తగా తీసుకొచ్చిన చట్టాలతో రవాణా రంగంపై అధిక పెనాల్టీలు వేయటమే కాకుండా చిన్న చిన్న తప్పులకు కూడా భారీ స్థాయిలో శిక్షలు వేయటానికి అనుకూలంగా ఈ నూతన చట్టాలు తీసుకొచ్చారని అన్నారు.ఆటో స్టాండ్ లో పార్కింగ్ స్థలం ఆక్రమణ గురవుతున్న సమస్య గురించి, వాహనదారుల వద్ద వసూలు చేస్తున్న ఆశీలు సమస్య గురించి సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు. 2020 వ సంవత్సరం నుంచి మెయిన్ రోడ్ లోని ఆర్ అండ్ బి బంగ్లాను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో అప్పటి మున్సిపల్ కమిషనర్ , అప్పటి సీఐ అనుమతితో వాహనాలను పార్కింగ్ చేసుకుంటున్నాము. అయితే కొన్ని నెలలుగా కొలిమి కార్మికులు ఆటో పార్కింగ్ స్థలంలో పాకాలు వేసుకొని వారి వృత్తిని కొనసాగించుతున్నారని, దీనివలన ఆటోలను పార్కింగ్ చేయుటకు స్థలం సరిపోవటం లేదని, భవిష్యత్తులో మరికొందరు ఆ స్థలమును వ్యాపార నిమిత్తం ఆక్రమిస్తే ఆటో పార్కింగ్ స్థలాలకు మరిన్ని ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. కనుక ఆటో పార్కింగ్ స్థల సమస్యను పరిష్కరించవలసిందిగా యూనియన్ కమిటీ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించుకున్నారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ ఆటో పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించుకున్న ప్రాంతాన్ని పరిశీలించవలసిందిగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నీ కోరారు. అదేవిధంగా సరుకు లోడింగ్, అన్లోడింగ్ సమయాలలో వాహనదారుల వద్ద నుంచి రుసుము వసూలు చేయమని మేము చెప్పలేదని, వాహనదారులు ఆశీలు వసూలు చేసే వారికి లోడింగ్, అన్లోడింగ్ సమయాల్లో ఎటువంటి రుసుము ఇవ్వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు పట్టణ సహాయ కార్యదర్శి జడ రాజ్ కుమార్, యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎన్ రాజేంద్ర, ట్రెజరర్ కె పోలయ్య, సభ్యులు ఎస్ సైదేశ్వర రావు, బి వీర్రాజు, టి అశోక్, కే నాగేశ్వరరావు, ఓర్సు శ్రీను, జి నాగేశ్వరరావు, పల్నాటి వెంకటేశ్వర్లు, టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి మనుగడలో జంతువులు భాగమే...

- నేడు జంతువులకు ఉచితంగా టీకాలు
- పశు వైద్యులు బషీర్

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** మనిషి మనుగడలో పశువులు, జంతువులు ఒక భాగం అయ్యాయని, జీవనోపాధి కోసం కొందరు, మరికొంతమంది ఆసక్తితో ఇష్టంతో జంతువులను పెంచుతుంటారని పశు వైద్యులు బషీర్ అన్నారు. ఏటా జూలై 6న ప్రపంచ జూనోసిస్ దేను పురస్కరించుకుని పెంపుడు జంతువులకు ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపిస్తున్న అంటువ్యాధుల్లో 61 శాతం జూనోటిక్ వ్యాధులేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటివరకు 250 వ్యాధులను గుర్తించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 250 ఉన్నప్పటికీ మన దేశంలో ప్రాణాంతక మైన జూనోటిక్ వ్యాధులు 15 వరకు ఉన్నాయని పేర్కొన్నారు.. పశువుల కాపరులు, పశువైద్యవృత్తిలో ఉన్నవారు, పశువుల డెయిరీఫాంలలో పనిచేసే వారు, పాల ఉత్పత్తుల్ని ఆహారంగా తీసుకునేవారు, సరదాకోసం కుక్కలు, పక్షులను పెంచుకునేవారికి వ్యాధిసోకే అవకాశం ఎక్కువగా ఉందన్నారు జూనోసిస్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే శుచి, శుభ్రత పాటించడం చాలా అవసరమన్నారు. పెంపుడు జంతువులను తాకినా కడుక్కోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పెంపుడు జంతువులను తాకిన వెంటనే యాంటీసెప్టిక్ లోషన్లు, సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలనన్నారు.. పశువులు ఈనినప్పుడు వాటి స్రావాలు, పిండాలను మూడు అడుగుల లోతులో పూడ్చి పెట్టాలన్నారు.. పెంపుడు జంతువుల మలమూత్రాల విసర్జనకు ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటిరేబిస్ టీకాలు వేయించాలన్నారు. కబేళాలలో పశువైద్యుడి ద్వారా సర్టిఫై చేసిన మాంసాన్ని మాత్రమే తినాలి.కుక్కలు, పిల్లులు వంటి జంతువులను చాలా మంది పెంచుకుంటా రన్నారు. అయితే ఈ జంతువులు కరిచినప్పుడు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించు కోవాల్సి ఉంటుందన్నారు. లేకుంటే ప్రాణాపాయ పరిస్థితులు నెలకొనే ప్రమాదముందన్నారు. పశు వైద్యాధికారుల వద్దకు తీసుకెళ్లి పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలి. పందులు, దోమల ద్వారా మెదడువాపు వ్యాధి, కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సంక్రమిస్తుంది. కుక్క కాటు వేస్తే తప్పనిసరిగా డాక్టర్ను సంప్రదించి, చికిత్స తీసుకోవాలి.

# నెట్‌వర్క్ లేకుండా ధరలు పెంచడం దారుణం

**డాక్టర్ చదలవాడ హరిబాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల జియో, ఎయిర్ టెల్ నెట్‌వర్క్ కంపెనీలు తమ సర్వీసు స్లాబులను దారుణంగా 20 శాతం పెంచారే తప్ప వినియోగదారులకు న్యాయమైన నెట్‌వర్క్ అందించడంలో వారు విఫలమయ్యారని గర్తపురి కన్స్యూమర్స్ కౌన్సిల్ వారు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సి.సి.ఐ. జాతీయ ఉపాధ్యక్షుడు డా!! చదలవాడ హరిబాబు పాల్గొని ప్రసంగిస్తూ అన్నారు. ఇతర కంపెనీల నెట్-వర్కుల నుండి తమ కంపెనీలకు మార్చుకునేందుకు ఆకర్షణీయమైన పథకాలను పెట్టి వినియోగదారులను ఆకర్షించి వారి నెట్ వర్క్ లోకి మారినాక సిగ్నల్ సరిగా రావటము లేదని పలుమార్లు ఫిర్యాదులు లిఖిత పూర్వకముగా, మేసేజ్ ల ద్వారా కంపెనీలకి ఫిర్యదు చేసినా నిర్లక్ష్యముగా ఉన్నారని హరిబాబు ఆవేదన చెందారు. ఏక పక్షముగా స్లాబులు పెంచడము ట్రాయ్ నిబంధనలను ధిక్కరించడమే అన్నారు. సదరు విషయాలను అన్ని వినియోగదారుల సంఘాలు వారు ట్రాయ్ కి కంప్లయింట్ చేయాలన్నారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ నెట్వర్క్ సిగ్నల్ సరిగా లేకుండా స్లాబు రేట్లు 20 శాతం పెంచేయటం సమంజసం కాదని, ఈ విషయంలో అన్ని వినియోగదారుల సంఘాలు మరియు ప్రజలు పోరాడాల్సిన




అవసరం ఉందని, ట్రాయి సైతం ఈ విషయంలో వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశములో గుంటూరు జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యులు బీరాల నాగేశ్వరరావు, మునిపల్లె కవిత, బేబీ సరోజని, యశ్వంత్ సిన్హా, వల్లెం చెన్నకేశవులు, మల్లిఖార్జునరావు, నాగమణి పాల్గొని ప్రసంగించారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించండి

**విజయపురిసౌత్, మేజర్ న్యూస్ :** జులై 7 న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ఎం.పీ.స్ నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ అధ్యక్షుడు పి. జోసఫ్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ అధ్యక్షుడు ఎన్. మోహన్ మాదిగ మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలోని నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల ఘనంగా నిర్వహించాలని అలాగే మహాజన నేత మంద కృష్ణ మాదిగ 59 వ పుట్టినరోజు వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని కోరారు.



ఈ సమాజం లో కులం పేరు చెప్పుకోవడానికి భయపడ్డ మాదిగ జాతి కి ఆత్మగౌరవాన్ని తెచ్చిన సంగం ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ గారు, మాదిగల తోపాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ప్రభుత్వ ల పై పోరాడి వారికి అండగా ఉంది ఎమ్మార్పీఎస్ ఉదాహరణ కు అగ్యశ్రీ కార్డు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులల్లో ప్రమోషన్లు, దివ్యంగుల పెన్షన్లు పెంపు కోసం ఉద్యమం సాధించడం,వృద్ధులు వితంతువుల పెన్షన్లు పెంపుకోసం ఉద్యమం అవిసాధించడం, మహిళల పై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై దోషులను శిక్షించాలని ఉద్యమం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సాధించడం, మాదిగలు ఉపకులల ప్రజలకు విద్య, ఉద్యోగ రాజకీయా రంగాలలో వాటా సాధించడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కపడుకోవడవం కోసం ఉద్యమం సాధించుకోవడం,ఇలా మాదిగ ల కోసం సమాజం కోసం పోరాటం చేస్తూనే ఉంది, గత 30 సం, రాలుగా మాదిగలతోపాటు సమాజంలో ని అన్ని వర్గాల ప్రజల మద్దతు తో అలుపెరగని పోరాటం చేస్తుంది ఎమ్మార్పీఎస్ అని మంద కృష్ణ మాదిగ, అన్నారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బి కుమార్ మాదిగ, పి సందీప్ మాదిగ, ఎన్ అహరోను మాదిగ , ఎన్ బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని జగన్ పరామర్శించడం సిగ్గుచేటు

**దళిత, ప్రజా సంఘాలు ఆగ్రహం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో**

ఐదు సంవత్సరాల దేశ, రాష్ట్రాల భవిష్యత్తును నిర్దేశించుకునే ప్రజలు పవిత్రమైన తమ ఓటును వేసే యంత్రాన్ని ధ్వంసం చేసి జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరామర్శించడం సిగ్గు చేటని దళిత, ప్రజా సంఘాలు పేర్కొన్నాయి. శుక్రవారం ఉదయం నగరంలోని స్థానిక అరండల్ పేటలో దళిత ప్రజా సంఘాలు విలేకరుల సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ – జాషువా – పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ఫలితాల అనంతరం వైకాపా ఫ్లోర్ లీడర్ గా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లకుండా ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేస్తున్నారనే ఆక్రోషంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్



మిషన్ ను ధ్వంసం చేసిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పిన్నెల్లి ఏమైనా స్వాతంత్ర సమర యోధుడా? లేదా ప్రజా సమస్యల కోసం పోరాడి జైలు పాలైన ప్రజా నాయకుడా అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ తరచూ నా ఎస్సీలు, నా బీసీలు అని పేరు ఉచ్చరించడమే తప్ప దళితులకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ పాలనలోనే కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు పోలీసులుడాక్టర్ సుధాకర్ ను విదేశీ ఉగ్రవాదులు పట్టుకున్నట్లు ఆయన పెడనక్కలు వెనక్కి విడిచి కట్టి నడిరోడ్డుపై గుండు గీసి చివరికి ఆయన మరణానికి కారకులైతే డాక్టర్ సుధాకర్ మృత దేహాన్ని సందర్శించలేదన్నారు. వి.సి.కె. పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ ని హత్య చేసి ఇంటికి డోర్ డెలివరీ చేస్తే దళితుడైన మృతుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లలేదని తెలిపారు. సోషల్ యాక్టీవిస్ట్ కనకవల్లి వినయ్ బాబు మాట్లాడుతూ చీరాల పట్టణంలో మాస్క్ పెట్టుకోలేదని నువ్వు కూడా అయినా కిరణ్ ను నడిరోడ్డు పై నిర్దాక్షిణ్యంగా పోలీసులు కొట్టి చంపితే ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లలేదన్నారు. దళితుడి శిరోమం డనం కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వైకాపాలోకు తీసుకువచ్చి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారని దుయ్యబట్టారు. అంతేకాకుండా 2024 ఎన్నికలకు ముందు అదే కేసులో శిక్ష పడిన తర్వాత కూడా 2024 శాసనసభ ఎన్నికల్లో వైకాపా టికెట్ ఇచ్చి పోటీ చేయించడం జగన్ దళిత వ్యతిరేక తత్వానికి నిదర్శనమన్నారు. గతంలో తమ సొంత పార్టీ వారు దళితుల పై దాడులు జరిపినా మాజీ ముఖ్యమంత్రులు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, ఎన్.టి రామారావు, కిరణ్ కుమార్ రెడ్డిలు సంబంధిత మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తరఫున ఇవ్వవలసిన నష్టపరిహారాన్ని ఫలితం అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో జిల్లా కార్యదర్శి వేము సమతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఆ ఇద్దరూ ఏకగ్రీవం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరి నుంచి మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని శుక్రవారం రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీలుగా ఉన్న సి.రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైకాపాకు రాజీనామా చేసి తెదేపాలో చేరారు. వారిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా, రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దాంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు ప్రస్తుతం ఉప ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవమయ్యాయి. తెదేపా సీనియర్ నేత సి.రామచంద్రయ్యకు ఎన్‌డీఏ కూటమి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. మరో స్థానాన్ని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి.హరి ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్‌డీఏ కూటమికి ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఎమ్మెల్సీలుగా వారిద్దరి ఎన్నిక లాంఛనంగా పూర్తయింది.

## జనసేన ఎమ్మెల్సీని కలిసిన బోనబోయిన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ మొదటి ఎమ్మెల్సీగా ఎన్నికైన పవన్ కళ్యాణ్ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి పిడుగు హరి ప్రసాద్ ని జనసేన పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బోనబోయిన మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడి పని చేసే నేతలకు గుర్తింపు దక్కుతుందని చెప్పారు.

## పోలీస్ కస్టడీకి పిన్నెల్లి.. అనుమతించిన కోర్టు

**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసు కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. అదనపు విచారణ కోసం పోలీసులు కస్టడీకి ఇవ్వాలని కోరగా మాచర్ల కోర్టు న్యాయమూర్తి అందుకు అంగీకరించారు. దీంతో పిన్నెల్లిని రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. మే 13న పోలింగ్ రోజు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రెచ్చిపోయారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేశారు. బయటకు వస్తున్న సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ నిలదీయటంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, రెడ్‌విత్ 149 ఐపీసీ కింద రెంటచింతల పీఎస్‌లో కేసు నమోదైంది. తనను చంపేయాలని పిన్నెల్లి వైకాపా శ్రేణుల్ని ఉసిగొల్పినట్టు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈకేసులో రామకృష్ణారెడ్డిని ఏ-1గా చేర్చారు.

## ఆగస్టులో కృష్ణ డెల్టాకు సాగునీరిస్తాం : మంత్రి నిమ్మల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీరివ్వడం ఆగస్టు వరకు సాధ్యం కాదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. "పులిచింతల ప్రాజెక్టులో గతంలో 40 టీఎంసీలు నిల్వ ఉంచుకొని వాడుకునే వాళ్లం. ప్రస్తుతం పులిచింతలలో అర టీఎంసీ కూడా లేదు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు కొంచెం తాగు, సాగునీరు ఇవ్వగలుగుతున్నాం. ఐదేళ్లుగా నిర్వహణ సరిగా లేక పట్టిసీమ మోటార్లు పనిచేయడం లేదు. జగన్ పరిపాలన వల్ల జలవనరుల శాఖ బాగా నష్టపోయింది. అసమర్థ పాలన వల్ల సాగునీటి ప్రాజెక్టులు 20 ఏళ్ల వెనక్కి వెళ్లాయి. పెండింగ్ ప్రాజెక్టుల పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం. "ఈవీఎం బద్దలు కొట్టడం తప్పు కాదని జగన్ మాట్లాడటం దారుణం. ఈవీఎంలను బద్దలు కొట్టడమంటే ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడమే. నిందితుడి తప్పేమీ లేదని జగన్ చేసిన వ్యాఖ్యలపై ఈసీ సుమోటోగా కేసు పెట్టాలని కోరుతున్నాం. జగన్ ఇలాగే ఉంటే మొన్న మూడంకెల్లో రెండే మిగిలాయి. భవిష్యత్తులో రెండు నుంచి ఒక సంఖ్య మాత్రమే మిగులుతుంది" అని వ్యాఖ్యానించారు.

## ఉచిత ఇసుక సరఫరా హర్షణీయం



**పొన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా.చంద్ర బాబు నాయుడు గృహ నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా ఇస్తామని ప్రకటించటం హర్షణీయ మనీ ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరే టి రామారావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన కార్మికుల సమావేశములో ఆయన పాల్గొని ప్రసంగించారు.గత ప్రభుత్వ ఇసుక పాల సీ విధానానికి గృహ మరియు ఇతర నిర్మాణ దారులు చాలా ఇబ్బందులు పడ్డారనిఅన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,పెండింగ్లో ఉన్న క్లైంలను వెంటనే పరిష్కరిచాలని అన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ బోర్డు ద్వారా ఆర్ధికసహాయం అందించాలని, రాజధాని నిర్మాణం నకు మన రాష్ట్ర కార్మికులకు పని చేయుట కు అవ కాశం కల్పించాలని కోరారు.సమావేశములోసెంట్రింగ్ వర్కింగ్ యూనియన్ అధ్యక్షులు గుంటూరు.ఏడుకొండలు.కార్యదర్శి, ఎం. అంజిరెడ్డి,బుజ్జీ,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సెంట్రింగ్ మేస్త్రి మృతి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు జాతీయ రహదారిపై చినకొండ్రుపాడు సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అచ్చయ్య అనే సెంట్రింగ్ మేస్త్రి మృతి చెందాడు. ప్రత్తిపాడు పోలీసుల కథనం ప్రకారం... ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రాహింపట్నం మండలం, గుంటుపల్లి గ్రామానికి చెందిన గరికముక్కు అచ్చయ్య (47) అను అతను సెంట్రింగ్ మేస్త్రిగా జీవిస్తున్నాడు. ఈనెల 5వ తేదీ తెల్లవారుజామున తన మోటార్ సైకిల్ పై ఒంగోలు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. విషయం గుర్తించిన 108 సిబ్బంది చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య నాగమణి ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ప్రత్తిపాడు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మ నాయుడు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడ సంతానం ఉన్నట్లు చెప్పారు.


### సూర్య విలేకరులు కావలెను..

**ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.**

### కావాల్సిన సెంటర్లు..

గుంటూరు మెడికల్, గుంటూరు కలెక్టరేట్, గుంటూరు జిల్లా పరిషత్, గుంటూరు లీగల్ , యూనివర్సిటీ

ప్రత్తిపాడు నియోజకవర్గం : ప్రత్తిపాడు ఆర్.సి ఇంచార్జ్, కాకుమాను, పెదనందిపాడు, వట్టి చెరుకూరు మండలాలు

తెనాలి నియోజకవర్గం : తెనాలి టౌన్, తెనాలి క్రైం, కొల్లిపర మండలం

పొన్నూరు నియోజకవర్గం : పొన్నూరు రూరల్, చేబ్రోలు మండలం

మంగళగిరి నియోజకవర్గం : మంగళగిరి ఆర్.సి, మంగళగిరి రూరల్, మంగళవారం క్రైం, తాడేపల్లి మండలం

NOTE : **గుంటూరు జిల్లాకు ప్రత్యేక ప్రతినిధులు కావలెను.**

**పల్నాడు జిల్లా...**

### కావాల్సిన సెంటర్లు..

**గురజాల నియోజకవర్గం:** గురజాల, గురజాల రూరల్, పిడుగురాళ్ల ఇంచార్జ్, పిడుగురాళ్ల రూరల్

**సత్తెనపల్లి నియోజకవర్గం** : సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి క్రైం, నకరికల్లు, ముప్పాళ్ళ, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట

**చిలకలూరిపేట నియోజకవర్గం:** చిలకలూరిపేట రూరల్, చిలకలూరిపేట క్రైమ్, నాదెండ్ల, యడ్లపాడు, నరసరవుపేట రూరల్, నరసరావుపేట క్రైం, నరసరావుపేట ఎడ్యుకేషన్, నరసరావుపేట మెడికల్

**ఆసక్తి కలిగిన వ్యక్తులు సంప్రదించండి..?**

**(అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత.. కొత్తవారికి అవకాశం )**

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి..

**9394423456**


# డ్వాక్రా రుణాల మంజూరులో అవకతవకలను సహించను

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్. హెచ్చరిక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** డ్వాక్రా పొదుపు సంఘాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రికఅని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి చెందాలని చంద్రబాబు కోరుకున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి డ్వాక్రా రుణాల మంజూరులో సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్షమించనని,పేద ప్రజల పట్ల అధికారులు రిసోర్స్ పర్సన్స్ మానవతా హృదయం కలిగి ఉండాలని ఎమ్మెల్యే నసీర్ గారు అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో 4360 డ్వాక్రా పొదుపు సంఘాలు ఉన్నాయని, వీటిని పరిశీలించడానికి 135 మంది రిసోర్స్ పర్సన్స్ పని చేస్తున్నారని, వీరంతా 6 గురు సి ఓ లు, ఒక సీఎం ఏం ఆధ్వర్యంలో పనిచేస్తున్నారని, వీరంతా తూర్పు నియోజకవర్గం లో ఉన్న 43600 మంది డ్వాక్రా మహిళ సభ్యుల అవసరాలు తెలుసుకుని సక్రమంగా పనిచేయాలని ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు. డ్వాక్రా సభ్యులకు ప్రభుత్వం నుంచి అందే 0 వడ్డీ ,పట్టణ సమృద్ధి యూనిట్లు, పీఎం స్వానిధి మొదలైన పథకాలను సక్రమంగా అందేలా చేయాలని మెప్మా ప్రాజెక్ట్ జిల్లా డైరెక్టర్ వారికి సూచించారు. అనధికారికంగా ఎవరైనా డ్వాక్రా గ్రూపుల సభ్యుల లావాదేవీలలో తలదూరిస్తే తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఇకపై తూర్పు నియోజకవర్గంలో డ్వాక్రా మహిళ సంఘాల రుణాల విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజెపి నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో గుంటూరు జిజిల్లా మెప్మా పీడీ కే.వెంకటేశ్వర్లు, సి ఎం ఎం శ్రీనివాస నాయక్, సి ఓ లు పాల్గొన్నారు.

## రాయపూడి హెూసన్నా ప్రార్థనా మందిరం వివాదంపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమావేశం..



**తుళ్లూరు మేజర్ న్యూస్:** రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం రాయపూడి గ్రామంలో నిర్మించి ఉన్న హెూసన్నా మందిరం వివాదంపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తుళ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సమావేశం అయ్యారు. రాజధాని ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రధానంగా నిర్మిస్తున్న సీడ్ యాక్సెస్ రోడ్డుకు మధ్యలో హెూసన్న మందిరం ఉంది. అప్పటి ప్రభుత్వం హెూసన్న మందిర నిర్వాహకుల చర్చించి ఒక ప్రాంతాన్ని నిర్దేశించినట్లు గ్రామస్తులు తెలిపారు అయితే దాని విరుద్ధంగా పక్కనే ఉన్న స్థలంలో హెూసన్నా మందిరం నిర్మాణాన్ని నిర్వాహకులు తలపెట్టారు .అయితే దీనిని రాయపూడి గ్రామస్తులు వ్యతిరేకించారు .దాంతో నిర్మాణం ఆగిపోయింది .ఈ తరుణంలో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి పనులు తలపట్టకపోవడంతో గత ఐదు సంవత్సరాలు యధా విధిగా హెూసన్న మందిరంలో ప్రార్థనలో కొనసాగాయి. నూతనంగా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం సీడ్ యాక్సెస్ రోడ్డు ని అభివృద్ధి చేయడంలో భాగంగా హెూసన్న మందిర వివాదం తెరపైకి వచ్చింది .దీంతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రాయపూడి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఒక్కొక్కరి నుండి ఆమె హెూసన్నా మందిరం నిర్మాణం పై ఉన్నటువంటి అభిప్రాయాలను గ్రామస్తుల నుండి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామస్తులు మాట్లాడుతూ భిన్న మతాలు ఉన్న రాయిపూడి గ్రామంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అభిలాషించారు. ప్రస్తుతం నిర్మించే ప్రాంతంలో ముస్లింలు హిందువులు ఎక్కువగా ఉన్నారని ప్రార్థన పరులు ఉన్న ప్రదేశంలో నిర్మిస్తే అందరికీ ఆమోద యోగ్యంగా ఉంటుందని సూచించారు. .అయితే భారత ధార్మిక పరిషత్తు నాయకులు తాలాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి ఇదే విషయమై చర్చించేందుకు వచ్చారు. అయితే జిల్లా కలెక్టర్ ఆయనకు అనుమతి ఇవ్వలేదు దీనిపై దాదాపు గంటసేపు ఆయన వేచి ఉన్నారు. గ్రామస్తుల నుండి సేకరించిన విషయాలను రికార్డు చేసుకుని తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.

## రోడ్డు విస్తరణ పనుల్లో నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తా.... ఎమ్మెల్యే ధూళిపాళ్ల





**పొన్నూరు మేజర్ న్యూస్:** రోడ్డు విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోయిన యజమానులకు సత్వరమే న్యాయం జరిగేటట్లు చూడాలని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశించారు .జిబిసి రోడ్ విస్తరణ పనులపై పొన్నూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్,రెవిన్యూ అధికారులతో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనుల్లో సర్వం కోల్పోయిన భావన యజమానులు సమస్యలను ఏకరువు పెట్టారు.షాపుల్లోని సామాగ్రిని తీసుకోవటానికి సమయం అడిగిన ఇవ్వకుండా కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పాలకులు తమను వేధించి సంతకాలు పెట్టించుకున్నారని బాధితుల ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు సైతం తమను బెదిరించారని ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆరోపణలు చేశారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించటంలో అధికార యంత్రాంగం విఫలమైనదన్నారు .మురుగునీటి కాల్వలు, విద్యుత్, మంచినీటి సదుపాయాలు నేటి వరకు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో కూల్చివేతకు పాల్పడిన అధికారులతోనే పని చేయించుకోవాల్సింది వచ్చిందన్నారు.రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారి సమస్యలు నాలుగు నెలల కాలంగా పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు.అందరికి సమస్యలు తెలుసుకొని వారి సూచనలతో వేగవంతంగా ,పారదర్శకంగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా మన్నారు.టిడిఆర్ బాండ్లు, ఇతర డాక్యుమెంట్లను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తా మనీ హామీ ఇచ్చారు.భవన యజమానులు వారి సమస్యలను మున్సిపల్ రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన పేర్కొన్నారు.రోడ్డు విస్తరణ సంబంధించి అధికారుల దగ్గరకు వచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు చొరవ చూపాల అని ఆయన ఆదేశించారు.వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొంత సమయాన్ని నిర్దేశించుకుని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా మన్నారు.పన్నులు ఇతర మినహాయింపులు కోరుతూ భవన యజమానులు వినతి పత్రం అందిస్తే వాటి పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లటం జరుగుతుందని ఆయన తెలిపారు.త్వరితగతిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.45 రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించి టీడీఆర్ బాండ్లు అందించే విధంగా కృషి చేస్తా మన్నారు.రోడ్డు విస్తరణ బాధితుల అందరికీ న్యాయం జరిగేలా చూస్తా మనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు సిబ్బంది బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ ఈపీఎఫ్‌వో, ఈఎస్ఐసీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



ఈ నెల 7న విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

25 కేంద్రాల్లో 7,834 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 05, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వతేదీ ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న ఈపీఎఫ్‌వో -పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. యూపీఎస్సీ ఈ నెల 7న ఈపీఎఫ్‌వోలో పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీలో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ సృజన శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరిశీలకులు అశోక్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి లైజన్ కమ్ రూట్ ఆఫీసర్లు, పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు, సహాయ సూపర్ వైజర్లు తదితరులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విజయవాడలో తొమ్మిది కేంద్రాల్లో ఈపీఎఫ్‌వో, 16 కేంద్రాల్లో ఈఎస్ఐసీ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపీఎఫ్‌వో పరీక్షకు 2,401, ఈఎస్ఐసీ పరీక్షకు 5,433 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు 25 మంది లైజన్ కమ్ రూట్ అధికారులు, 25 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సహాయ సూపర్‌వైజర్లు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరం మేరకు పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖను, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో అదనపు బస్సులను నడపాలని ప్రజా రవాణా అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీల నిఘాకు, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేయాలని.. తాగునీరు అందుబాటులో ఉంచడం, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు ముఖ్యమన్నారు. అభ్యర్థులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించేలా చూడాలని కలెక్టర్ సృజన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా జానకి రామయ్యగారి ఇంట అమ్మాయిగారు




**గుంటూరు, జులై 5, మేజర్ న్యూస్ :** ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా బాపట్ల వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. మీ అభిమాన జీ తెలుగు సీరియల్స్ అమ్మాయిగారు, జానకి రామయ్యగారి మనవరాలు నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలుగు ఇటీవల బాపట్లలో ప్రముఖ నటీనటులతో కార్యక్ర మాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది ఈ కార్యక్రమం ఆదివారం జి తెలుగులో ప్రసారం కానుంది.నటి గౌతమి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జి తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న అమ్మాయిగారు, జానకి రామయ్యగారి మనవరాలు నటినటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకు న్నారు. రెండు సీరియల్స్ నుంచి హాజరైన నటీనటుల ఆదిరిపోయే ఎంట్రీతో ఆరంభమైన కార్యక్రమం కోలాహలంగా సాగింది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ సభ్యులు నరేంద్రవర్మ హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై ఓ వికలాంగురాలిని సన్మానించి సమాజ స్ఫూర్తి మద్దతును తెలియజేశారు. డ్రామా జూనియర్స్ పిల్లలు ప్రముఖ నటులు చిరంజీవి, బాలకృష్ణ మేనరిజంతో చేసిన అల్లరి అందరినీ కడుపుబ్బా నవ్వించింది.ఈ ఆదివారం రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో... తప్పక చూడండి!

## అంబేద్కర్ భవన్ పునః నిర్మాణం చేపట్టాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భవన్ పునర్నిర్మాణం నిమిత్తమై మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిపాదన మేరకు కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో వంపుగడవుల చౌదరి, బండి కరుణాకర్ న్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 వ తేది జాబ్ మేళా

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 9 వ తేది మంగళవారం అవనిగడ్డలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మండలి వెంకట్రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సహకారంతో అంజనాస్ ఫౌండేషన్, గ్రామీణ యువజన వికాస సమితి ఆద్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు గాంధీక్షేత్రంలో జాబ్ మేళా మొదటి ఉద్యోగాల సంబరం నిర్వహిస్తున్నట్లు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కు అపోలో ఫార్మసీ లిమిటెడ్, టాటా టెక్నాలజీస్, స్నిండర్ ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, సుప్రజిత్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, మదర్స్ సన్ సుమి సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలైన్స్ డిజిటల్ కంపెనీలలో 800 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాకు 10 వ తరగతి, ఇంటర్, డిగ్రి, డిప్లొమో పూర్తి చేసిన యువతి, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆశక్తి కలిగిన నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 9 వ తేది ఉదయం 10 గంటలకు గాంధీక్షేత్రంకు చేరుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9290689808 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## వన మహోత్సవానికి ఏర్పాట్లు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వన మహోత్సవ సన్నాహాల్లో భాగంగా అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ ఎల్.ఎఫ్.ఆర్ ప్రాంతంలో వన మహోత్సవ నిర్వాహణకు ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగడ్డ కరకట్ట పక్కన ఎల్.ఎఫ్.ఆర్‌కు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు పరిశీలించారు. ఇరిగేషన్ అతిథి గృహంలో ఇరిగేషన్, డ్రైనేజి, ఉపాధి పథకం, అటవీ శాఖ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ డి.ఇ రావెళ్ళ రవికిరణ్, ఇన్‌చార్జ్ డ్రైనేజి డి.ఇ పులిగడ్డ వెంకటేశ్వరరావు, అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారిణి ఎల్ అరుణకుమారి, ఎఇలు చిరంజీవి, జనార్ధన్, రవితేజ, హరీష్, శ్రీరామ, డి విజయ్, ఎపిఓ కె రవికుమార్, స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వినర్‌లు డాక్టర్ డిఆర్‌కె ప్రసాద్, డాక్టర్ సరిగోపుల పద్మవతి పాల్గొన్నారు.

## టీడీపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ మర్యాదపూర్వంగా కలిశారు. ఆయనతో పాటు సిరాజుద్దీన్, మస్తాన్, రామ్ తుల్లా, తస్లీమ్ బేగ్, 15వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న పీపీఎస్ మోటర్స్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్‌లో భాగమైన పిపిఎస్ మోటర్స్, 40 వేల ఫోక్స్‌వేగన్ వాహనాలను విక్రయించటం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ రాష్ట్ర డీలర్‌గా అవతరించినట్లు వెల్లడించింది. దేశంలో ఫోక్స్‌వేగన్ కోసం అతి పెద్ద టచ్ పాయింట్‌ల నెట్‌వర్క్‌ను పిపిఎస్ మోటర్స్ కలిగి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి ఐదు రాష్ట్రాల్లో 33 టచ్ పాయింట్‌లు విస్తరించి ఉన్నాయి.

## బెస్పోక్ ఏఐ డేస్ ఆఫర్లను ఆవిష్కరించిన శామ్ సంగ్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తన బెస్పోక్ ఏఐ ఆధారిత డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుతమైన ప్రమోషన్‌లను ప్రకటించింది. ఈ ఆఫర్‌లతో, శామ్‌సంగ్ ఏఐని డెమోక్రటైజ్ చేయడం, దాని డిజిటల్ ఉపకరణాలను వినియోగదారులకు మరింత అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. శామ్మీుసంగ్ యొక్క కొత్త శ్రేణి బెస్పోక్ ఉపకరణాలు, టాస్క్‌లను క్రమబద్ధీకరించడానికి ఏఐని సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా స్మార్ట్ లివింగ్‌ను ప్రారంభిస్తాయి. ఈ నెల 5 నుండి, వినియోగదారులు తదుపరి పది రోజుల పాటు ఏఐ ఆధారిత జీవన ప్రయోజనాల కొరకు ప్రత్యేక డీల్‌ల ప్రయోజనాన్ని పొందవచ్చు.

## రైతులకు వెన్నంటి ఉండే లక్ష్యంతో గోద్రెజ్ ఆగ్రోవెట్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇటీవల తమ చానల్ భాగస్వాముల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మూడు కొత్త ఉత్పత్తులను ప్రకటించింది. మొక్కజొన్న, వరికి సంబంధించి ప్రస్తుతమున్న హైబ్రీడ్ విత్తనాల పోర్ట్‌ఫోలియోను మరింత పటిష్టం చేస్తూ కంపెనీ మొక్క జొన్నలో జీఎంహెచ్ 6034, జీఎంహెచ్ 4110లను, వరిలో నవ్యను ప్రవేశ పెడుతున్నట్లు వెల్లడించింది. తద్వారా తమ ఆర్‌అండ్‌డీ సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంపై, ప్రతికూల వాతావరణ పరిస్థితులను మరింతగా ఎదుర్కొనే హైబ్రీడ్‌లను ఉత్పత్తి చేయడంపై తమకుగల నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారతీయ రైతాంగానికి సేవలందించడం, వారి అభ్యున్నతికి తోడ్పడటంలో కంపెనీకిగల నిబద్ధతను ఈ ఉత్పత్తులు పునరుద్ఘాటిస్తాయి.



## రైతులకు అవగాహన కార్యక్రమం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం కానూరు సచివాలయంలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ(మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్) కౌవుల రైతుల కార్డ్స్ గురించి రైతులందరికీ సమావేశం ఏర్పాటు చేసి కార్డ్స్ గురించి రైతులందరికీ అవగాహన కల్పించారు. సదరు సమా వేశానికి పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, బోలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, ఈవన సత్యనారాయణ, మోకా వెంకన్న, వంకా వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల నిమిత్తం హెల్పింగ్ హాండ్స్ సహాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన ముళ్లపూడి బ్రహ్మం, జోగి త్రినాథ్ అనే వ్యక్తులు చనిపోయారు. వీరి అంత్యక్రియల నిమిత్తం మల్లవోలుకి చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఒక్కక్కరికి రూ.5000ల చొప్పున మొత్తం ఇద్దరికీ రూ.10,000ల సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ ప్రత్తిపాటి స్వామి శివుడు నాంచారయ్య హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో అతిసారం దూరం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో అతిసార వ్యాధి, కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జె. పావని గొల్లపాలెం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జె పావని మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు అతిసారం, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు ప్రబలకుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగుట, ఆహార పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలసినదిగా కోరారు. చిన్న పిల్లల్లో వచ్చే అతిసార వ్యాధిని నియంత్రించుటకు తల్లిదండ్రులు వద్ద వైద్య సిబ్బంది ఓ ఆర్ యస్, జింక్ మాత్రలను పంపిణీ చేయుట జరుగుతుందన్నారు. జిల్లా ఆరోగ్య విద్య, విస్తరణాధికారి బి. శివసాంబి రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో ప్రధానమైనవి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధులు. ఈటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన వీటిని నియంత్రించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కే.మురళి, జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు బి. రాజేంద్ర కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పీవీ పరమేశ్వరరావు, సిహెచ్వి వసుంధర దేవి, ఎస్ రాంబాబు, ఎం వి మోహన్ రావు, ప్రసన్నంబ, గాయత్రి, మురళి, ఆశాలు,ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అతిసార ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కడ కూడా మంచినీరు కలుషితమై అతిసార ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో అతిసారా వంటి వ్యాధులు ప్రబలకుండా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి మంచినీటి జలాశయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలం సుల్తానగరంలో ఉపరితల జలాశయాన్ని పరిశీలించారు. గ్రామంలో కుళాయి కనెక్షన్లు, ట్యాంకులు పరిశుభ్రం, బ్లీచింగ్ స్టాకు, క్లోరినేషన్, మోటార్ లీకేజీలకు సంబంధించిన రికార్డులను వారు తనిఖీ చేశారు. పక్కనే నివసిస్తున్న చిట్టిబొమ్మ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని ట్యాంకును శుభ్రం చేస్తున్నారా లేదా మంచినీరు ఎలాగుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారంలో రెండు రోజులు నీరు బాగుంటుందని మిగతా రోజుల్లో పచ్చగా ఉంటున్నాయని చెప్పడంతో ఆ నీటిని తెప్పించుకొని ప్రయోగశాలలో పరీక్షలు చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అంతవరకు నీటిని కాచి వడగట్టి తాగాలని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని ట్యాంకులను తప్పకుండా శుభ్రం చేస్తున్నారా లేదా ఫోటోలు తీసి పంపించాలని, ఎక్కడా మంచినీరు కలుషితం కారాదని స్పష్టం చేస్తూ ఎక్కడైనా నీటి పైపులైన్లు లీకేజ్ ఉన్నాయా లేదా గమనించి సరిగా ఉంటే ధ్రువీకరణ పత్రం పొందాలన్నారు. లీకేజీ ఉంటే దాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మంచినీరు కలుషితమై అతిసారా వంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని విధాల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ట్యాంకులు పరిశుభ్రం చేశాక చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులచే సంబంధిత రిజిస్టర్లో సంతకాలు తీసుకోవడం లేదని ఇకపై అలా జరగకుండా గ్రామస్తులు సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గూడూరు మండలం తరకటూరు గ్రామంలోని ఆకుమర్రు తో పాటు 19 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే సమగ్ర మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డీఓ డి. రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, పామర్రు, ఉయ్యూరు తహసీల్దార్లు పల్లవి, గురుమూర్తి రెడ్డి, డి ఈ నటరాజు, ఏఈ నాగరాజు, విఆర్ఓ ఏ బాలాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ సహాయకులు రాజా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్ లో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అవస్థలు పడ్డారు





**నందిగామ, జూలై 5, మేజర్ న్యూస్ :** జగన్ సర్కార్ ఇసుక విధానం కారణంగా ఐదేళ్ల పాటు.. భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అవస్థలు పడ్డారు అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం నాడు భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం లో భాగంగా అధ్యక్షులు తురక రామస్వామి, గౌరవాధ్యక్షులు పీతాన్ మేస్త్రి,, కార్మికులు తంగిరాల సౌమ్యని ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో పనులు లేక వేల మంది ఉపాధి లేక బలవన్మరణాలు చెందారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, ముఠా మేస్త్రీలు లక్షల రూపాయలు నష్టపోయి దివాలా తీశారు అని, సొంత రాష్ట్రంలో ఉపాధి లేక కూలీలు పొరుగు రాష్ట్రాలకు వలసపోయారన్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై భవన నిర్మాణ కార్మికులు గంపెడు ఆశలతో ఉన్న తరుణంలో ఏపీలో ఉచిత ఇసుక విధానాన్ని పునరుద్ధరిస్తామని తాజాగాచంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించడంతో భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ మాయలో పడి భవన నిర్మాణ రంగ కార్మికులు భయంకరమైన జీవితాన్ని అనుభవించారు అని వైసిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మాఫియా లాగా ఇసుకను దోచేసి పేదవాడికి బంగారం కన్నా ఎక్కువ చేశారు అని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో 26 లక్షల క్లైములు అయితే వైసిపి హయాంలో జీరో బోర్డు ఉంది ఎంత నష్టపోయారు అన్నదానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జనసేన నేత శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జూలై 5, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ పట్ల అంకిత భావం, నిబద్ధత కలిగిన నాయకుడు బొలియశెట్టి శ్రీకాంత్ అని పలువురు వక్తలు అన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొలియశెట్టి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు కొండపల్లి పట్టణంలో గురువారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నిబద్ధతతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శ్రీకాంత్ అభినందనీయులన్నారు. అనేక సేవా కార్యక్రమాలతో జనసేన పార్టీని, పార్టీ సిద్ధాంతాలను ఆయన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగారని చెప్పారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. శ్రీకాంత్ ను పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, సీనియర్ నాయకుడు వై.నాగేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి మానుబోలు శ్రీనివాసరావు, కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ ఛైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, పోసాని కోటేశ్వరరావు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, బాలాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, మైలవరం నందిగామ జగ్గయ్యపేట తిరువూరు నూజివీడు నియోజకవర్గాల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# నందిగామకు నీటి కష్టాలు తీర్చండి



## మునేటిపై చెక్ డ్యాంతో పాటు ఇంటింటికీ ఇంకుడు గుంతలు

## నందిగామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో (ప్రభుత్వ ఆసుపత్రి) డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయండి

## ఎమ్మెల్యే సౌమ్య పర్యావరణ పరిరక్షణ సమితి నేతల వినతి

**నందిగామ, జులై 5, మేజర్ న్యూస్ :** నగర పంచాయితీ వారు ఇంకుడు గుంతల ఆవశ్యకతను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరచి ప్రతి ఇంటితో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసే విధంగా, నందిగామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి)లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్ర నాథ్, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్, సభ్యులు రాయపాటి రవీంద్ర వినతిపత్రాన్ని అందించారు. భూగర్భ జలాలు తగ్గిన కారణంగా, బోర్ వెల్స్ ఎండిపోవడం వలన, నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది వందల నుండి తొమ్మిది వందల అడుగులు బోర్ వెల్ వేసినప్పటికీ నీరు రాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. మునేటిలో ప్రతి సంవత్సరం చాలా నీరు వృధాగా వెళ్లి కృష్ణానదిలో కలుస్తుందని, చెక్ డ్యాం నిర్మాణం జరిగితే కొంతవరకు నీటి నిల్వ చేసి భుగర్భజలాలు పెంచుకోవచ్చని సౌమ్యకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, 2014-19 టీడీపీ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇంకుడు గుంతల ఏర్పాటును ఒక ఉద్యమంలా చేసి ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి వాటర్ లెవల్స్ పెంచికునే విధంగా చేసి చూపించారని కానీ, 2019 తరువాత వైసీపీ ప్రభుత్వం ఆ కార్యక్రమాలను నిర్వీర్యం చేసిందన్నారు.

నందిగామకు నీటి కష్టాలు తీర్చేందుకు మునేటిపై చెక్ డ్యాం నిర్మాణ ప్రతిపాదనలు తమ దృష్టిలో ఉన్నాయని జూన్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల కార్యక్రమం సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి వివరించడం జరిగిందని తెలిపారు. కాగా కూటమి మేనిఫెస్టోలో ప్రతి ఇంటికీ నీరు కార్యక్రమం వంటి పథకాలు ఉన్నాయని ఆ దిశగా కార్యక్రమాలు జరుగుతాయని ఇంకుడు గుంతల అంశంతో పాటు నందిగామ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుపై కూడా పై అధికారులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని తంగిరాల సౌమ్య తెలిపారు.



## వీర కుమారికి డాక్టరేట్ ప్రదానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రి కళాశాలలో అర్ధశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న కళాశాల పూర్వ విద్యార్థి అన్నపరెడ్డి వీర కుమారికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. యూనివర్సిటీలో అర్ధశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథంకు డాక్టరేట్ ఇచ్చినట్లు పరిశోధన విభాగం కో ఆర్డినేటర్ పి కిరణ్మయి శుక్రవారం చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో కోళ్ళ పెంపకం సమస్యలు, అవకాశాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ ప్రకటించారు. వ్యవసాయ రంగంలో నిరుద్యోగతను తగ్గించి ఉపాధి అవకాశాలు పెంచుటకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయుటకు కష్టం ఎక్కువ అయినప్పటికి లాభాలు ఎక్కువ పొందే అవకాశం గల కోళ్ళ పెంపకం గ్రామీణులకు ఉపయుక్తంతో పాటు లోతైన పరిశోధన అంశాలను దీనిలో వివరించారు. ఇంత వరకు 20 జాతీయ, అంతరాష్ట్రీయ సదస్సులలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ మధుబాబు పర్యవేక్షకులు ప్రొఫెసర్ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు వీరకుమారిని అభినందించారు.

## అత్యుత్తమ బ్యాంక్ మేనేజర్ బచ్చు నాగరాజు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బచ్చు నాగరాజు బదిలీ పై గుంటూరు వెళ్తున్న సందర్భంగా బ్యాంక్ కస్టమర్లు అందరూ కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. చిన్న వయసులోనే మేనేజర్‌గా ఉద్యోగం సాదించి బ్యాంక్ కస్టమర్ల అభిమానం చూరగొన్న నాగరాజు బదిలీ, తమకు తీరని లోటు అని కస్టమర్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు, మేనేజర్ నాగరాజు ను శాలువా తో సత్కరించి. బాధ్యతాయుతమైన, అంకితభావం గల, ఉత్తమ మేనేజర్ అని కొనియాడారు. బ్యాంక్ కు ఏ పని మీద ఏ కస్టమర్ వచ్చినా, మేనేజర్, స్టాఫ్ ఎంతో ఆదరిస్తారని, గోల్డ్ లోన్ కోసం కేవలం 10 నిమిషాల సమయం సరిపోతుందని, వ్యాపారస్తులు తమకు అవసరమగు లోన్లు సులభతరంగా పొందుతున్నామని ఖాతాదారులు చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంక్ స్టాఫ్ మాట్లాడుతూ మేనేజర్ నాగరాజు దగ్గర డ్యూటీ ఎంతో సంతోషం తో గడిచిందని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులుకు జైలు, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్‌లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి ఆర్.వి.శర్మ, 20 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## 30 శాతం రాయితీతో వినియోగదారులకు అందుబాటులో ఆప్కో వస్త్రాలు.

**ఆప్కో షో రూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాల పై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో మోగా షోరూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల, కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షో రూమ్ ద్వారా అన్ని రకాల వస్త్రాల అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం సమీపంలో గల ఆప్కో మెగా షో రూమ్‌లో 30 శాతం రాయితీ పై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. www.apcohandlooms.com ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మిత్రా, పేటెమ్ వంటి అన్‌లైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చునని ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆప్కో షోరూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ ఆ ప్రకటనలో కోరారు.



## విస్తీరణ పనులు వేగవంతం చేయాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన విద్యుత్ లైన్‌ల విస్తీరణ పనులు వేగవంతం చేసినట్లు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగడ్డ పాతకోటలో నూతన విద్యుత్ స్తంబాలు వేసే కార్యాక్రమాన్ని బుద్ధప్రసాద్ ప్రారంభించారు. పాతకోటలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం నూతన విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేసినట్లు మండలి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ సుబ్రహ్మణ్యం, ఎఇ పి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వేకనూరులోని ఆదిత్యునికి విశేష పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచ్చేసి ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి జ్యేష్ఠ బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వామి వారికి విశేష పూజలు, అలంకారాలు నిర్వహించారు. ఆగమ పండితులు వి బాలకృష్ణమాచార్యులు ఆద్వర్యంలో స్వామి వారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్రౌతు రాంమోహన్‌రావు దంపతులు స్వామి వారికి విశేష అలంకారాలు నిర్వహించి సహస్ర నామ అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహికంగా ఆదిత్య హృదయ సూత్ర పారాయణం చేయగా పెద్ద సంఖ్య భక్తులు స్వామి వారిని దర్శించుకోగా తీర్ధ ప్రసాదాలను వితరణగా అందించారు. ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు దంపతులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శరవేగంగా తాగునీటి పైపులకు మరమత్తులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ పరిధిలో తాగు నీరు అందించేందుకు పైప్‌ల ద్వారా మంచినీటిని అందిస్తున్న తరుణంలో కొన్ని ప్రాంతాల్లో పైప్‌లు లీక్ అవ్వడంతో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ భర్త రమేష్‌లు శుక్రవారం లంకమ్మమాన్యం, రాజశేఖరపురం, మండలీనగర్‌లో మరమత్తులకు గురైన పైప్‌లను తొలగించి నూతన పైప్‌లు ఏర్పాటు చేసి తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇటీవల డయేరియాపై మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఒక్క డయేరియా కేసు కూడా రాకూడదని సూచించడంతో మండలి సూచనలు మేరకు శరవేగంగా పనులు నిర్వహిస్తున్నారు.

## జంతువుల ద్వారా వచ్చే వ్యాధులపై అప్రమత్తం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శనివారం రోజున ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో నగరంలోని కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, కె బి య న్ కాలేజ్ దగ్గర ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్యం ఆశ్రమం, ఐరన్ కాంప్లెక్స్ వద్ద ఉదయము 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంట వరకు వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్), డా. పి.రత్నావళి తెలిపారు. ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారన్నారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జంతువుల నుంచి మనుషులకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డా.బి.సోమ శేఖర్ రెడ్డి తెలిపారు.



## అమ్మినేని జ్వాలా ప్రసాద్ కు సన్మానం

**నందిగామ, జులై 5, మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల సమయంలో తంగిరాల సౌమ్య ఆదేశాలతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని ప్రజలలోకి తీసుకొని వెళ్ళటానికి ప్రముఖ పాత్ర వహించిన తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్‌ని సన్మానించిన శాసనసభ్యురాలు లితంగిరాల సౌమ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ కామసాని సత్యవతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వెంకటరమణ (వెంకట్రావు) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 14 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



**నందిగామ, జూలై 5, మేజర్ న్యూస్ :** మండలంలోని యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్దవరం హై స్కూల్‌లో నిర్వహించారు. పెద్దవరం, చెరువుకొమ్ము పాలెం, తక్కెళ్ళపాడు, లింగాలపాడు, అడవిరావులపాడు, అంబారుపేట,ఐతవరం, కంచల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల లో సభ్యత్వాలు నమోదు చేశారు. ఉపాధ్యాయులు యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో ప్రభుత్వం కల్పించే పదిహేను వేల రూపాయలు సహాయాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కు మాత్రమే ఇవ్వాలని ఉపాధ్యాయులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విధంగా చేయటం మూలంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులపై పూర్తిగా వైద్యం జరగాలని కోరారు. ఉపాధ్యాయులు సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం కంటే ముందుగానే ప్రస్తుత సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు యం వి ఎస్ ఎన్ బెనర్జీ, ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు, సీనియర్ నాయకులు జక్కనాచారి, బి రామారావు, ఎలమందయ్య, బి.వి.రమణ, టి.వెంకటేశ్వరరావు,కె. దుర్గా ప్రసాదు పాల్గొన్నారు.

## శివాలయంలో వారాహి అమ్మ వారి నవరాత్రులు

**ది.06-07-2024 శనివారం నుంచి 15-07-2024 సోమవారం వరకు**

**ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ (బాబీ)**





**కంచికచర్ల జూలై 5 మేజర్ న్యూస్ :** స్థానిక అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయం లో ఉన్న శ్రీ అన్నపూర్ణ అమ్మవారికి జూలై 6-07-2024 వతేది అనగా శనివారం నుంచి 15-07-2024 సోమవారం వరకు వారహి అమ్మ వారి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది ఆలయ ప్రధాన అర్చకులు కాకాని బాబీ తెలిపారు. ఆషాఢమాసం పురస్కరించుకొని 15వ తేదీ సోమవారం వరకు నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు. అన్నపూర్ణ అమ్మవారికి వారాహి నవరాత్రులలో రాత్రి వేళల్లో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కావున భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృప కరుణ కటాక్షములకు పాత్రులు కాగలరని అర్చకులు కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు, రమేష్ హాస్పిటల్ జంక్షన్ వద్ద శుక్రవారం ట్రాఫ్ఫిక్ నియమ నిభందనలు, హెల్మెట్ ధరించడం వలన కలుగు ఉపయోగాలపై అవగాహనా కార్యక్రమము ట్రాఫిక్ డి.సి.పి. కే.చక్రవర్తి చేపట్టారు. ఈ నేపధ్యంలో హెల్మెట్ ధరించడం, మోటారు వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ.....వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదములను నివారించుటకు సమాజంలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా చట్టాలను గౌరవిచాలని, ప్రతిఒక్కరూ తమతమ గమ్య స్థానములకు సురక్షితంగా వెళ్ళేందుకు రహదారి నియమ నిభందనలకు అనుగుణంగా మోటారు వాహన నిబంధనలను పాటిస్తూ వాహనములను నడపాలని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమములో ట్రాఫిక్ డి.సి.పి. కే.చక్రవర్తి, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., ప్రసాద్, 4వ ట్రాఫిక్ ఏ.సి.పి. యం.జనార్ధన్, ఇన్స్పెక్టర్లు, సేఫేర్ ఇండియా రోడ్స్ సంస్థ ఓజా, వీడు రోడ్ సేఫ్టీ సంస్థ వాసు పాల్గొన్నారు.



### మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు

## అడ్మిషన్ బ్రోచర్ విడుదల

**మైలవరం, జూలై 5, మేజర్ న్యూస్ :** మైలవరంలోని డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024- 25 సంవత్సరం జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ బ్రోచర్ శుక్రవారం ఉదయం కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపల్ ఇల్లా రవి విడుదల చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి కల్పించే కోర్సులు సంబంధించిన అడ్మిషన్ వివరాలు తెలియజేస్తూ కళాశాలలో బి ఎ హానర్, ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ ఆడిటోరియం, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి. సి,యూత్ రెడ్ క్రాస్,జే కే సి, కెరియర్ గైడెన్స్, స్కాలర్షిప్ తదితర ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కావున ఇంటర్ పూర్తి అయిన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగారావు,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించండి

### చిన్న పత్రికలకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలివ్వండి

### ఎంపీ పురంధ్రీశ్వరికి నిమ్మరాజు చలపతి రావు వినతి



**విజయవాడ మేజర్ న్యూస్ :** కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రంలో మీవంతుగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా లోక్సభలో ప్రమాణ స్వీకారం అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురంధ్రీశ్వరిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సరైన ఆదాయ వనరులు లేక రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికలనేకం కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని ఎంపీ పురంధ్రీశ్వరిని నిమ్మరాజు కోరారు.

# నకిలీ హాల్‌మార్క్ ఆభరణాలు స్వాధీనం





**విజయవాడ మేజర్ న్యూస్ :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ వివిధ ప్రదేశాల్లో విజయవంతంగా దాడులు నిర్వహించి, నకిలీ హాల్‌మార్క్ ఆభరణాలు స్వాధీనం చేసుకుంది. శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్, తాడిపత్రిలో నకిలీ ఆభరణాలను తనిఖీల్లో గుర్తించారు. శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్ మార్కింగ్ సెంటర్ ప్రొప్రైటర్ మాలేపాటి సుదర్శన్ బాబు, తాడిపత్రి, అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్, షేక్ మహమ్మద్ అల్తాఫ్, ప్రొప్రయిటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్, తాడిపత్రి, అనంతపురం చెల్లుబాటు అయ్యే బిఐఎస్ లైసెన్స్ లేని బంగారు ఆభరణాలు, ఇది బిఐఎస్ చట్టం, 2016లో ని సెక్షన్ 14, సెక్షన్ 15 ఉల్లంఘనగా గుర్తించారు. రెండు బృందాలుగా ఈ దాడులు నిర్వహించారు. టీమ్ 1లో రమాకాంత్ సాగర్ ఎం, జాయింట్ డైరెక్టర్, దరూరు అఖిల్, డిప్యూటీ డైరెక్టర్. టీమ్ 2లో కె సాయి కౌశిక్, డిప్యూటీ డైరెక్టర్, డి వివేక్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ వున్నారు. బిఐఎస్ విజయవాడకు అందిన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి విచారణ చేయగా శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్‌లో బంగారు ఆభరణాలను పరీక్షించి మార్కింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ దాడిలో నకిలీ ఆభరణాలు, ఆభరణాల మార్కింగ్‌కు ఉపయోగించే యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా బిఐఎస్ చట్టం 2016లోని సెక్షన్ 14, సెక్షన్ 15లను ఉల్లంఘించినందుకు సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.

